నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 23-6-2020 RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2011 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :26 సంచిక: 282 పేజీలు:4 వెల: రూ.1/-

ఆగ్రాలో కరోనా కలకలం

48 గంటల్లోనే 28మంది కరోనా రోగులు మృతి

లక్నో,జూన్22(ఆర్ఎన్ఎ): ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో కరోనా వైరస్ స్థానికులను కలవర పెడుతోంది. 48 గంటల్లోనే 28 మంది కరోనా రోగులు మృతి చెందారు. ఈ విషాద ఘటన ఆగ్రాలోని ఎస్ఎన్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకుంది. ఒకేసారి 28 మంది కరోనా రోగులు మృతి చెందడంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులపై సీరియస్ కూడా అయ్యారు. రోగుల మృతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు ఓ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కరోనా బారిన పడ్డ 28 మంది బాధితులు చికిత్స పొందేందుకు ఎస్ఎన్ మెడికల్ కాలేజీకి వచ్చారు. ఆస్పత్రిలో చేరిన 48 గంటల్లోపే వారంతా ప్రాణాలు విడిచారు. ఇప్పటి వరకు ఆగ్రాలో కరోనాతో 75 మంది చనిపోయారు. అయితే ఈ 28 మంది ఆకస్మాత్తుగా చనిపోవడానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఇప్పటి వరకు ఆగ్రాలో కరోనాతో చనిపోయిన వారిలో 85 శాతం మంది 50 ఏళ్ల వయసు పైబడ్డ వారే. గుండెజబ్బులు, మూత్ర పిండాల వ్యాధితో పాటు డయాబెటిస్ తో బాధపడుతున్న వారికి కరోనా సోకడంతో.. అలాంటి వారే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు. ఆగ్రాలో గత 20 రోజుల్లో 32 మంది కరోనాతో మృతి చెందగా.. జూన్ 1వ తేదీ నుంచి 48 గంటలకు ఒకరి చొప్పున మరణిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటి వరకు 17,731 పాజిటివ్ కేసులు నమోదు కాగా, 550 మంది మరణించారు. అత్యధికంగా గౌతమబుద్ధ నగర్ లో 1,419, ఆగ్రాలో 1,137, కాన్పూర్ నగరలో 962, ఘజియాబాద్ లో 877, లక్నోలో 813 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

నేడు యధావిధిగా పూరీ జగన్నాధ రథయాత్ర

స్టేను ఎత్తేస్తూ అనుమతులు మంజూరు చేసిన సుప్రీంకోర్టు
భక్తులు లేకుండానే రథయాత్ర సాగేలా సుప్రీం ఆంక్షలు
ప్రత్యక్ష ప్రసారంతో భక్తులకు వీక్షించే అవకాశం
పరిమిత సంఖ్యలో రథయాత్రకు అనుమతులు

న్యూఢిల్లీ,జూన్22(ఆర్ఎన్ఎ): ఒడిశాలో అత్యంత వైభవంగా జరిగే పూరీ జగన్నాథ రథయాత్రకు సుప్రీం అనుమతి ఇచ్చింది. దీంతో కట్టుదిట్టమైన భద్రత, ఆంక్షల మధ్య మంగళవారం సాయంత్రం యాత్రను నిర్వహించనున్నారు. తొలిసారిగా భక్తులకుఅనుమతి లేకుండా రథయాత్రను నిర్వహించబోతున్నారు. కరోనా మహమ్మారి వ్యాప్తి నేపథ్యంలో కేవలం నిర్వాహకులు, పూజారుల సమక్షంలో మాత్రమే జరుపుకోవాలని ఆంక్షలు విధిస్తూ.. సుప్రీం కోర్టు ఇంతకుముందు ఇచ్చిన తీర్పుని వెనక్కి తీసుకుంది. స్థానికులతో మాత్రమే రథయాత్ర నిర్వహించుకోవచ్చని సోమవారం తాజాగా తీర్పు ఇచ్చింది. పరిస్థితులను బట్టి రథయాత్ర నిర్వహించాలా వద్దా అన్న విషయాన్ని ఒడిశా ప్రభుత్వం నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ కల్పిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. కరోనా వ్యాప్తి నేపథ్యంలో పూరీ జగన్నాథ రథయాత్రకు సుప్రీంకోర్టు ఇటీవలే స్టే విధించింది. జగన్నాథ రథ యాత్ర నిర్వహించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, అనుమతి ఇవ్వాలని కేంద్రం, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టును కోరాయి. దీనిపై కోర్టు విచారణ జరిపి పూరీ జగన్నాథ రథయాత్రకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కానీ కేవలం పూరీలో మాత్రమే జగన్నాథ రథయాత్ర నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కరోనా వ్యాప్తి కారణంగా భక్తులు లేకుండానే 1యాత్ర నిర్వహించాలని సూచించింది. కరోనా ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఈ రథయాత్రకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని, రథ యాత్రను ప్రత్యక్ష ప్రసారం చేయాలని కోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు సూచనల మేరకు మంగలవారం సాయంత్రం పూరీ జగన్నాథ రథ యాత్ర ప్రారంభం కానుంది.రథయాత్రలో లక్షలాది భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, దీనికి అనుమతి ఇస్తే వైరస్ ప్రబలే ప్రమాదం ఉందని, ఈ వేడుకను నిలిపేయాలని గత గురువారం సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. అయితే వందల ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాన్ని అడ్డుకోవద్దని, ఆ తీర్పుపై రివ్యూ చేయాలని కోరుతూ 21 మంది పిటిషనర్లు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. దీంతో వాటిపై సోమవారం విచారణ చేపట్టింది. దీనిపై పిటిషనర్లతో పాటు సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. పూరీ జగన్నాథుడి రథయాత్ర కోట్ల మంది భక్తుల నమ్మకానికి సంబంధించిన అంశ మని, శతాబ్దాలుగా వస్తున్న సంప్రదాయాన్ని అడ్డుకోవద్దని తుషార్ మెహతా కోరారు. కరోనా దృష్ట్యా ఈసారి ప్రజలు లేకుండానే నిర్వహించేందుకు అనుమతించాలని కోరారు. కరోనా టెస్టులు చేసిన అనంతరం నెగటివ్ వచ్చిన వాళ్లు మాత్రమే జగన్నాథుడి ఆలయంలో పని చేస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయం ప్రకారం జూన్ 23న రథయాత్రలో పూరీ జగన్నాథుడు బయటకు రాకుంటే, మరో 12 ఏళ్ల పాటూ రాకూడదని కోర్టుకు వివరించారు. దీనిని పరిగణనలోకి తీసుకుని కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఉండేలా స్థానికులతో రథయాత్ర నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. దీంతో కరోనా వైరస్ ప్రబలకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఆలయ కమిటీ అత్యంత జాగరూకతతో రథయాత్రను నిర్వహించవచ్చని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది.

మంచి భవిష్యత్ కోసమే హరితహారం

రాబోయే తరాలు బాగుండాలన్నదే కెసిఆర్ లక్ష్యం
హరితహారం కార్యక్రమంపై సమీక్షించిన మంత్రి కెటిఆర్

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): భవిష్యత్ తరాలకు మెరుగైన పట్టణం, రాష్ట్రం అందించాలన్న సంకల్పంతో హరితహారం కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 25న ప్రారంభం కానున్న ఆరో విడత హరితహారం కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు వారికి లబ్ది చేకూరేలా, ఓట్లు వచ్చే, మళ్లీ ఎన్నికల్లో గెలిచే కార్యక్రమాలపై దృష్టి పెడుతారని, కానీ ముఖ్యమంతి కేసీఆర్ మాత్రం వచ్చే ఎన్నికలు కాదు, రాబోయే తరాలు బాగుండాలన్న ఉద్దేశంతో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. మన పిల్లలకు.. మనకు వారసత్వంగా ఇచ్చిన హైదరాబాద్ కంటే మెరుగైన పట్టణం, రాష్ట్రాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని దృఢమైన సంకల్పంతో కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామాలకు వెళ్లినప్పుడు, ఔటర్ రింగ్‌రోడ్డుపై చెట్లు పెరిగి పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుందన్నారు. అలాగే ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చిన వారు ఎయిర్‌పోర్టులో దిగి, ఔటర్ రింగ్‌రోడ్డు మీదుగా హైదరాబాద్‌కు వచ్చేటప్పుడు బాగా కనిపిస్తుందని, చెట్లు మంచిగున్నయని చెప్పినప్పుడు గర్వంగా అనిపిస్తుందన్నారు. గ్రామాల్లో ప్రస్తుతం చెట్లు పెట్టాలన్న కల్చర్ వచ్చిందన్నారు. గ్రామాల్లో మా కోసం చేస్తున్న అమలు చేస్తున్న కార్యక్రమమని, రాజకీయంగా ఏ లబ్ది లేదు.. మంచి ఆలోచన, మంచి మనస్సుతో చేపట్టిన కార్యక్రమమని ప్రజల్లోకి వెళ్లిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఏడాది కూడా హైదరాబాద్‌లో భారీ ఎత్తున హరితహారం కార్యక్రమం నిర్వహిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. మొక్కలు నాటడం, కాపాడడం సామాజిక బాధ్యతని, హైదరాబాద్‌లో ఉన్న పౌరులందరూ మొక్కలు నాటాలని కోరారు. పిల్లలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అందరికీ మొక్కలు అందజేస్తామని తెలిపారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 15 వరకు హరితహారం కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి అర్వింద్‌కుమార్, కమిషనర్ లోకేశ్‌కుమార్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

24వతేదీ వరకు రాచకొండ పరిధిలో నిషేధాజ్ఞలు

-సభలూ,సమావేశాలకు అనుమతి లేదన్న కమిషనర్

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): రాచకొండ పోలీస్‌కమిషనరేట్ పరిధిలో ఈనెల 24వ తేదీ వరకూ ఊరేగింపులు, బహిరంగ సభలను నిషేధించినట్టు కమిషనర్ మహేశ్ భగవత్ వెల్లడించారు. ప్రస్తుతం నెలకొన్ని పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రత్యేకించి కమిషనరేట్ పరిధిలో బహిరంగ సభలు, ఊరేగింపులు నిర్వహించరాదని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో వీటిని నిర్వహించాల్సి వస్తే జోనల్‌డిప్యూటీ కమిషనర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రజలు అక్రమంగా మారణాయుధాలను కలిగి ఉండడం, బహిరంగ ప్రదేశాల్లోనూ, రోడ్లపైనా ఎక్కువ మంది ఒక చోట గుమిగూడడం, ఇతరులకు ఆటంకాలు కలిగించడం వంటి చర్యలు కూడా చేయరాదన్నారు. రాళ్లను కలిగి ఉండడం, వాటిని తరలించడం, లౌడ్‌స్పీకర్స్, మైకులను వినియోగించడాన్ని కూడా నిషేధించినట్టు తెలిపారు. ప్రజలు నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తే వారిపై పోలీస్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే కొన్నింటికి నిషేధాజ్ఞల నుంచి మినహాయింపు ఇచ్చారు. ఇందులో పోలీసు అధికారులు కూటీ, మిలిటరీ అధికారుల విధులు, హోమ్‌గార్డ్స్ విదులు, బొనెడ్ శవయాత్రలకు అనుమతి ఉంటుందన్నారు. నిషేధాజ్ఞలు ఈనెల 18వ తేదీ ఉఆయం 6గంటల నుంచి 24వతేదీ ఉదయం 6గంటల వరకూ కొనసాగుతాయని అన్నారు.

పదో తరగతి విద్యార్థులకు గ్రేడ్లు విడుదల

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): తెలంగాణలో పదో తరగతి విద్యార్థులకు గ్రేడ్లు ఖరారయ్యాయి. సోమవారం మధ్యాహ్నం నుంచి వెబ్‌సైట్‌లో వివరాలు చూసుకోవచ్చని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మెమోలు తమ తమ పాఠశాలలో తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు ఉంటే పాఠశాల ద్వారా ఎస్ఎస్‌సీ బోర్డుకు తెలియజేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో కరోనా వైరస్ విజృంభణ నేపథ్యంలో పదో తరగతి పరీక్షలను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

చరిత్రలో నేటినిజం

కం॥ శ్రీ తేరమై చెలఁగాండు-'ది
వాతర్ల' కేలంటు లాసి వాజ్మయు మూర్తిన
ప్రాతేటముX- కవిదూర
బ్నాతేరుడసి 'వేంకటాపదాసి' గాంబతునే!!

(జూన్ 23 దివాకర వేంకటాపదాని జయంతి..)

-రాధశ్రీ
సెల్: 9494481210

సిఎం కెసిఆర్ రాకతో మరింత ధైర్యం వచ్చింది

తమ కుటుంబానికి అండగా ఉంటానన్న హామీతో భరోసా
కెసిఆర్ రాకపై కల్నల్ సంతోష్ బాబు తల్లిదండ్రుల స్పందన

సూర్యాపేట,జూన్22(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా మమ్మల్ని పరామర్శించడానికి ఇంటికి రావడం ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని సంతోష్ బాబు తల్లిదండ్రులు అన్నారు. తమ కొడుకు చేసిన త్యాగానికి దేశమంతా గర్విస్తోందిన, సిఎం కెసిఆర్ రావడం తమకుమరింత ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. రెండు, మూడు రోజుల క్రితం ప్రకటించిన విధంగా పిల్లలకు రూ. 4 కోట్లు, తల్లిగా తనకు రూ. కోటి ఇచ్చారని చెప్పారు. అంతేకాకుండా హైదరాబాద్‌లో ఇంటి స్థలం ఇచ్చారని, తన కోడలుకు గ్రూప్-1 ఉద్యోగం కూడా ఇచ్చారని చెప్పారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారని ఆమె అన్నారు. సీఎం కేసీఆర్ మాటల్లోనే కాకుండా చేతల్లో కూడా చూపించారని ఆమె కొనియాడారు. అంతకుముందు ముఖ్యమంత్రి సంతోష్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఎంతో పాటు మంత్రి జగదీశ్ రెడ్డి, పలువురు ఉన్నతాధికారులు సూర్యాపేటకు వెళ్లారు. సిఎం రాకతో సూర్యాపేటలో ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశాన్ని రక్షిస్తున్న సైనికులకు తెలంగాణ ఇచ్చే గౌరవం ఇది. సమస్యాత్మకమైన సరిహద్దుల్ని నిత్యం పహారా కాస్తూ .. భరతమాతకు అనన్యమైన సేవలు అందజేస్తున్న జవాన్లకు అండగా నిలవడం అంటే ఇదే. వీరుడి మరణాన్ని గుర్తించి.. ఆ కుటుంబానికి తెలంగాణ సీఎం కేసీఆర్ ఆదుకున్న తీరు అసాధారణమైంది. సైనిక యోధుల కుటుంబాలకు ప్రభుత్వాలు ఎల్లవేళలా తోడుగా ఉంటాయన్న భరోసాను ఇచ్చే రీతిలో తెలంగాణ సర్కార్ స్పందించిన తీరు శుభసూచకం అని అన్నారు.

లడఖ్‌లోని గాల్వన్ లోయలో చైనా సైనికుల క్రూరమైన దాడిలో కల్నల్ బిక్కుమళ్లు సంతోష్‌బాబు ప్రాణాలు విడిచాడు. దొంగదెబ్బ తీసిన డ్రాగన్ చేతిలో కల్నల్ సంతోష్‌తో పాటు అతని బృందంలోని 20 మంది సైనికులు వీరమరణం పొందారు. తెలంగాణలోని సూర్యాపేట జిల్లాకు చెందిన కల్నల్ సంతోష్‌బాబుకు .. రాష్ట్ర ప్రభుత్వం ఘన నివాళి అర్పించింది. సైనికుల్లో మనోనిబ్బరాన్ని నింపే విధంగా.. సంతోష్ కుటుంబాన్ని తెలంగాణ సర్కార్ ఆదుకున్నది. చైనాతో జరిగిన ఘర్షణలో భారతీయ సైనికులు చనిపోయిన తీరు పట్ల సీఎం కేసీఆర్ తీవ్రంగానే స్పందించారు. సోమవారం సూర్యాపేట వెళ్లిన సీఎం కేసీఆర్.. అక్కడ కల్నల్ సంతోష్ కుటుంబాన్ని పరామర్శించారు. తొలుత కల్నల్ చిత్రపటానికి పుష్ప నివాళి అర్పించారు. ఆ తర్వాత ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కల్నల్ సంతోష్ భార్య సంతోషికి.. చెక్, జాబ్ ఆఫర్, ఇంటి స్థలాలకు చెందిన పత్రాలను సీఎం కేసీఆర్ అందజేశారు. వీరయోధుడి కుటుంబానికి అండగా ఉంటానని ప్రకటించిన సీఎం కేసీఆర్.. ఓ మహాయోధుడిలానే ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారం.. 5 కోట్ల చెక్, గ్రూప్ 1 స్థాయి ఉద్యోగం, హైదరాబాద్‌లో ఇంటి స్థలాలకు చెందిన పత్రాలను కేసీఆర్ అందజేశారు. అమర జవాన్ల కుటుంబాల్లో అఖండ స్ఫూర్తిని నింపే విధంగా సీఎం కేసీఆర్ తన మహోన్నత వ్యక్తిత్వాన్ని ప్రదర్శించారు. దేశరక్షణ కోసం సంతోష్ ప్రాణత్యాగం చేశారని కుటుంబసభ్యులతో ఆయన తెలిపారు. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నన్ను సంప్రదించాలంటూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపారు. సంతోష్ మరణం ఎంతోగా కలిచివేసిందన్నారు.

మృతదేహాల మాయంపై సిపి ఆరా

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): హైదరాబాద్ నగరంలో మాయమవుతున్న కోవిడ్ పాజిటివ్ మృతదేహాలపై సీపీ అంజనీ కుమార్ ఆరా తీశారు. స్పెషల్ బ్రాంచ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదృశ్యం అవుతున్న మృతదేహాలపై ప్రత్యేక దర్యాప్తు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని పోలీస్ స్టేషన్‌లలో పాజిటివ్ కేసులు ఎక్కువ కావడంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. స్పెషల్ బ్రాంచ్‌లో కీలకంగా విధులు నిర్వర్తించిన ఎనిమిది మంది సిబ్బందిని కమిషనర్ అంజనీ కుమార్ అభినందించారు.

కర్నల్ సంతోష్ కుటుంబానికి సహాయం అందించిన సీఎం కేసీఆర్

కల్నల్ సంతోష్‌బాబు కుటుంబానికి సిఎం కేసీఆర్ పరామర్శ
అమరవీరుడి చిత్రపటం వద్ద ఘన నివాళి
ఇచ్చిన హామీ మేరకు 5కోట్ల చెక్కు అందచేత
అన్ని విధాలా సాయంగా ఉంటామని హామీ

సూర్యాపేట,జూన్22(ఆర్ఎన్ఎ): గాల్వన్ లోయలో వీరమరణం పొందిన కర్నల్ సంతోష్ బాబు కుటుంబాన్ని సీఎం కేసీఆర్ పరామర్శించారు. నేరుగా ఆయన ఇంటికి వెళ్లిన సిఎం కల్నల్ సంతోష్‌బాబు చిత్రపటం వద్ద నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు మార్గంలో సీఎం కేసీఆర్ సూర్యాపేట వెళ్లారు. చైనా సైనికులో దాడిలో అమరుడైన కల్నల్ సంతోష్ బాబు చిత్రాపటానికి పుష్ప నివాళి అర్పించారు. ఆ తర్వాత సీఎం కేసీఆర్.. కల్నల్ కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఆ వీరయోధుడి కుమారుడు, కుమార్తెను కూడా పలుకరించారు. సంతోష్ భార్య సంతోషి, తల్లితండ్రులతోనూ సీఎం కేసీఆర్ కాసేపు ముచ్చటించారు. కల్నల్ సంతోష్ భార్య సంతోషితో మాట్లాడిన కేసీఆర్.. ఆమెకు గ్రూప్ వన్ జాబ్ అపాయింట్ ఆఫర్‌ను అందజేశారు. అంతేకాకుండా కుటుంబానికి అయిదు కోట్ల రూపాయల చెక్‌ను కూడా అందజేశారు. షేక్‌పేటలో 650 గజాల ఇంటి స్థలాల పత్రాలను కూడా సీఎం కేసీఆర్.. కల్నల్ సంతోష్ కుటుంబానికి అందజేశారు. ఆర్థిక సాయంతో పాటు గ్రూప్ వన్ జాబ్ ఇస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. కల్నల్ సంతోష్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అయిదు కోట్ల ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించింది. ఇందులో భాగంగా కోటి రూపాయలను తల్లిదండ్రులు పేరుమీద, నాలుగు కోట్లు సంతోషి పేరుమీద చెక్కులను అందచేసారు. సూర్యాపేటలోని కల్నల్ సంతోష్ నివాసానికి వెళ్లిన వారిలో విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, రోడ్లు, భవనాలు, గృహనిర్మాణ, శాసనసభా వ్యవహారాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంపీ సంతోష్ కుమార్, రాష్ట్ర సీఎస్ సోమేశ్ కుమార్ ఉన్నారు. సిఎం కెసిఆర్ రాకతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రపంచ వ్యాప్తంగా కరోనాస్వైరవిహారం

అన్ని దేశాల్లో కొత్తగా 1,83,000 కేసులు నమోదు
ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటన

జెనీవా,జూన్22(ఆర్ఎన్ఎ): ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ స్వైరవిహారం చేస్తున్నది. ఆదివారం ఒక్కరోజే ప్రపంచం అన్ని దేశాల్లో కలిపి 1,83,000 కరోనా కేసులు కొత్తగా నమోదయ్యాయి. ఒక్కరోజే 4,743 మంది మరణించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రకటించింది. కొత్తగా నమోదైన పాజిటివ్ కేసుల్లో అత్యధికంగా బ్రెజిల్‌లో 54,771 ఉండగా, అమెరికాలో 36,617, భారత్‌లో 15,400 కేసులు ఉన్నాయని వెల్లడించింది. పెద్ద సంఖ్యలో కేసులు నమోదవడంతో ప్రపంచవ్యాప్తంగా పాజిటివ్ కేసుల సంఖ్య 90,44,563కి చేరింది. ఈ మహమ్మారి వల్ల ఇప్పటివరకు 4,70,665 మంది బాధితులు మరణించారు. వైరస్ బారినపడిన 48,37,952 మంది కోలుకోగా, మరో 37,35,946 మంది చికిత్స పొందుతున్నారు. అమెరికాలో ఆదివారం 36వేల పైచిలుకు కేసులు నమోదవడంతో మొత్తం కేసుల సంఖ్య 23,56,657కి పెరిగింది. దేశంలో ఇప్పటివరకు 1,22,247 మంది మరణించగా, 12,54,055 మంది చికిత్స పొంతున్నారు. మరో 9,80,355 మంది బాధితులు కోలుకున్నారు. బ్రెజిల్‌లో కరోనా కేసులు ర్యాపిడ్ స్పీడ్‌లో రికార్డవుతున్నాయి. దీంతో దేశంలో 10,86,990 మంది కరోనా వైరస్ బారిన పడగా, 50,659 మంది మృతిచెందారు. మరో 4,57,105 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. రష్యాలో ఇప్పటివరకు 5,84,680 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ కారణంగా 8,111 మంది బాధితులు మరణించారు. భారత్‌లో నిన్న ఒక్క రోజే 15,400 పాజిటివ్ కేసులు నమోదవడంతో మొత్తం కేసుల సంఖ్య 4,26,910కి చేరింది. దేశంలో ఇప్పటివరకు 13,703 మంది మరణించారు. ఐదో స్థానంలో ఉన్న యూకేలో ఇప్పటివరకు 3,04,331 కరోనా కేసులు నమోదవగా, 42,632 మంది బాధితులు కన్నుమూశారు. స్పెయిన్‌లో- 2,93,352 కేసులు, 28,323 మరణాలు,పెరూలో- 2,54,936 కేసులు, 8,045 మరణాలు,చిలీలో- 2,42,355 పాజిటివ్ కేసులు, 4,476 మరణాలు,ఇటలీలో- 2,38,499 కేసులు, 34,634 మరణాలు,ఇరాన్‌లో- 2,04,952 కేసులు, 9,623 మరణాలు, చైనాలో కొత్తగా 25 కేసులు నమోదవగా, అందులో రాజధాని బీజింగ్‌లోనే 22 కేసులు ఉన్నాయి. దక్షిణ కొరియాలో సుమారు 200 కేసులు నమోదయ్యాయి. ఇందులో ఎక్కువగా సియోల్‌కు సంబంధించినవే ఉన్నాయి. స్పెయిన్‌లో కరోనా కేసులు తగ్గుముఖం పట్టడంతో మార్చి 14 నుంచి కొనసాగుతున్న స్టేట్ ఎమర్జెన్సీని ప్రభుత్వం ఎత్తివేసింది. యూరోపియన్ దేశాల నుంచి వచ్చేవారికి 14 రోజులు క్వారంటైన్ తప్పనిసరి చేసింది.

కరోనాతో ఓ వైద్యుడు, మరో ఎఎస్ఐ మృతి

భువనగిరిలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి పాజిటివ్

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ బారిన పడి హైదరాబాదులో ఓ డాక్టర్ మరణించాడు. వారం రోజుల కిందట జ్వరంతో కిమ్స్ హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు డాక్టర్ జ్ఞానేశ్వర్ (70). అనుమానంతో కరోనా టెస్టులు నిర్వహించగా పాజిటివ్ అని తెలింది. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 8 గంటలకు మరణించాడని తెలిపారు కుటుంబసభ్యులు. కరోనాతో పాటు బిపి కూడా ఉండటంతో జ్ఞానేశ్వర్ చనిపోయాడని డాక్టర్లు తెలిపారన్నారు. కాకతీయ మెడికల్ కాలేజ్ లో డాక్టర్ డిగ్రీ పొందిన జ్ఞానేశ్వర్.. కరోనా పేషంట్స్ కు ట్రీట్మెంట్ ఇవ్వలేదన్నారు. లాక్ డౌన్ నుంచి జ్ఞానేశ్వర్ అతడి క్లినిక్ ను బంద్ చేశారని చెప్పారు. కరోనాతో ఓ ఏఎస్ఐ మృతి చెందారు. పాతబస్తీ కాలాపత్తర్ పోలీస్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న యూసుఫ్(47) కరోనాతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. ఛత్రినాక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఏఎస్ఐగా పదోన్నతి పొంది కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల మొదటి వారం నుంచి విధులు నిర్వహిస్తున్నారు. ఈ 15న కరోనా నిర్ధారణ కావడంతో గాంధీలో చికిత్స పొందుతూ యూసుఫ్ మృతి చెందారు. ఇకపోతే భువనగిరి పట్టణానికి చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కిడ్నీలో స్టోన్స్ రావడంతో ఆపరేషన్ నిమిత్తం ఓ ప్రైవేట్ ఆస్పత్రిని బాధితుడు ఆశ్రయించాడు. టెస్టుల్లో కరోనా పాజిటివ్ నిర్ధారణ కావడంతో ఆపరేషన్‌కు వైద్యులు నిరాకరించారు. నెగిటివ్ వచ్చిన తర్వాత ఆపరేషన్ చేస్తామని వైద్యులు చెబుతున్నారు. ప్రయివేట్ ఆసుపత్రుల్లో చేరేందుకు వెళ్తే బెడ్స్ ఖాళీ లేవనడంతో అర్ధరాత్రి యువకుడు తిరిగి ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకుని వైద్య సిబ్బంది గాంధీ ఆస్పత్రికి తరలించింది.

కరోనా ఉల్లంఘించినందులకే అదుపులోకి తీసుకున్నాం

హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు 'జలదీక్ష'కు పిలుపునిచ్చి కోవిడ్-19 నిబంధనలను ఉల్లంఘించబోయిన కాంగ్రెస్ నేతలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ పిటిషన్‌లో పేర్కొంది. జల దీక్ష చేపట్టకుండా తమను అక్రమంగా హౌజ్ అరెస్టు చేశారని కాంగ్రెస్ నేతలు కోర్టుకెక్కిన సంగతి తెలిసిందే. దీనిపై గతంలో వాదనలు విన్న రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వాన్ని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ మేరకు దాఖలు చేసిన కౌంటర్ లో ప్రభుత్వం కాంగ్రెస్ నేతలు ఆరోగ్యశాఖ సూచనలను ఎక్కడా పాటించలేదని పేర్కొంది. కేవలం రాజకీయ అజెండాతోనే కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద జల దీక్షకు పిలుపునిచ్చారని తెలిపింది. దీక్ష కోసం పోలీసుల అనుమతి కూడా తీసుకోలేదని వెల్లడించింది. కరోనా విజృంభణ, శాంతి భద్రతల కారణాలతోనే కాంగ్రెస్ నాయకులను ఇంటి వద్దే ఆపినట్లు ప్రభుత్వం తన కౌంటర్ లో పేర్కొంది. దీనిపై స్పందించిన పిటిషనర్ తరఫు న్యాయవాది రచనా రెడ్డి, త్వరలోనే రిప్లై కౌంటర్ దాఖలు చేస్తామని వెల్లడించారు.

ఇసుక మాఫియాపై హైకోర్టు జోక్యం-కలెక్టర్ ప్రొసీడింగ్స్‌పై నోటీసులు

పెద్దపల్లి,జూన్22(ఆర్ఎన్ఎ): మంథని నియోజకవర్గ పరి

కరోనా కంట్రోల్ చర్యలపై దృష్టి సారించాలి

నేటినిజం
మంగళవారం 23-6-2020

దేశంలో కరోనా విజృంభణ ఆందోళనకరంగా తయారయ్యింది. కేసుల సంక్య పెరుగుతున్నతీరు, వైద్యం అందుతున్న పరిస్థితులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఎప్పుడు ఎక్కడ ఎవరికి కరోనా సోకుతుందో అన్న ఆందోళన కలుగుతోంది. అనేకమంది ప్రముఖులకు కరోనా సోకడం వారు,ఆస్పత్రుల్లో చేరడంతో సామాన్యులు తీవ్ర వేదనకు గురవుతున్నారు.

దీనికి సరైన మందులు లేకపోవడంతో ఎప్పుడెలా ఉంటుందో అన్న భయం వెన్నాడుతోంది. ఇకపోతే సుప్రీంకోర్టు ఆదేశాలతో దేశవ్యాప్తంగా ఆస్పత్రుల్లో ఒకేరకమైన ఫీజులు ఉండేలా చూడాలి. తాజాగా వెలువడ్డ నిరోధక మందుల పరీక్షలు జరిపి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. అప్పుడే కరోనా నివారణకు అవకాశం ఏర్పడగలదు. ప్రజాప్రతినిధులు కరోనా బారిన పడడం వారు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చేరడం తో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో విశ్వాసం లేకుండా పోతోంది. ఇక దేశంలో మరోమారు లాక్‌డౌన్ ఉండబోదని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలే సీఎంలతో జరిగిన వీడియో భేటీలో ప్రకటించారు. దీంతో ప్రజలు స్వేచ్ఛగా బయట తిరుగుతున్నారు. పనుల కోసం బయటకు రాక తప్పడం లేదు. దీంతో పని ప్రదేశాల్లో రక్షణ లేకుండా పోయింది. కరోనా వైరస్ మరింత పేట్రేగుతున్నదని గత కొన్ని రోజులుగా వెలువడుతున్న గణాంకాలు చెబుతున్నాయి. కొత్తగా బయటపడే కేసుల సంఖ్య అపారంగా పెరగడమే కాదు...మరణాల రేటు కూడా అంతే మొత్తంలో పెరుగుదల కనిపిస్తోంది. కరోనా వైరస్ తీవ్రత కారణంగా ఆలయాలు తెరుచుకోవడంతో పలుప్రాంతాల్లో పూజారులకు కూడా వైరస్ సోకింది. ఎవరూ ఊహించని రీతిలో జగన్నాధ రథయాత్రకు సుప్రీం కోర్టు బ్రేక్ వేసింది. కొన్ని రాష్ట్రాల్లో కరోనా మరణాల రేటు ఈ జాతీయ సగటును మించిపోయింది. కొత్తగా బయటపడిన కేసుల్లో 55 శాతం ఢిల్లీ, మహారాష్ట్ర, తమిళనాడు లవే. ప్రపంచవ్యాప్తంగా కరోనా ఉగ్రరూపం దాలుస్తోంది.

కరోనా మహమ్మారి వ్యాప్తి రోజురోజుకు పెరుగు తూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజు భారీగా పెరుగుతున్న కరోనా కేసుల సంఖ్య ఏకంగా లక్షా 83 వేల కేసులు నమోదైనట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఒక్క రోజు వ్యవధిలో ఇన్ని కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. టెస్టుల సంఖ్య పెరగడం, అధిక సంఖ్యలో వైరస్ వ్యాప్తి చెందడం వల్ల ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదవు తున్నట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

గత 24 గంటల్లో నమోదయిన కేసులతో కలుపుకుని ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కరోనా కేసుల సంఖ్య 87,08,008కు చేరగా.. ప్రపంచవ్యాప్తంగా మరణాల సంఖ్య 4,61,715కు చేరింది. మరణాల్లో రెండింట మూడొంతుల మరణాలు అమెరికాలోనే, ప్రపంచవ్యాప్తంగా నమోదయిన కరోనా కేసులు, మరణాల సంఖ్యలో అమెరికా ప్రథమ స్థానంలో ఉంది. ఇప్పటి వరకు అమెరికాలో 2.2 మిలియన్లకు పైగా కరోనా కేసులు నమోదు కాగా 1,20,000 మరణాలు. కరోనా వైరస్ బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో పాటు మరీ ముఖ్యంగా లాటిన్ అమెరికాలో వేగంగా వ్యాప్తి చెందుతుంది.నిరంతరాయంగా పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి, వారిని వేరు చేయడం ఒక్కటే ఈ మహమ్మారిని అరికట్టడాని కున్న ఏకైక మార్గమని ప్రపంచ ఆరోగ్య సంస్థ మొదట్లోనే చెప్పింది. కానీ మన దేశంలో కరోనా పరీక్షలు విస్తృతంగా సాగటం లేదు. కొన్ని రాష్ట్రాలు సొంత చొరవతో, బాధ్యతతో ఆ పని చేస్తున్నా చాలా రాష్ట్రాలు భారత వైద్య పరిశోధనా మండలి మార్గదర్శకాలు లేవన్న సాకు చూపి పరిమిత స్థాయిలోనే పరీక్షలు జరుపుతున్నాయి. అలాగే కరోనా లక్షణాలున్నా దాన్ని దాచిపెట్టి, పరీక్షలు చేయించుకోనివారుంటున్నారు. పెద్ద సంఖ్యలో గుమిగూడే కార్యక్రమాలు, వేడుకలు వంటివాటికి దూరంగా ఉండాలని ప్రభుత్వాలు సూచిస్తున్నా అది అరణ్యరోదనే అవుతోంది. దాంతో రోగ లక్షణాలు బయటపడనివారు యధేచ్ఛగా తిరుగుతూ అనేకమందికి అంటించడం,

వారిద్వారా అది మరింతగా వ్యాపించడం తప్పడం లేదు. కనుకనే కేసుల తీవ్రత ఇంతగా వుంది. ఇకపోతే ఢిల్లీలో కేంద్రానికీ, అక్కడి కేజీవ్రాల్ ప్రభుత్వానికీ మధ్య వున్న మొదటినుంచీ వున్న వైరం కరోనా వైరస్‌ను అరికట్టడంలో పెద్ద ప్రతిబంధకంగా మారింది. ఢిల్లీలో కేసుల సంఖ్య శరవేగంతో పెరుగుతున్న తీరు అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. వచ్చే నెలాఖరునాటికి ఢిల్లీలో 5.5 లక్షల కరోనా కేసులుంటాయని, 80,000 బెడ్‌లు అవసరం పడొచ్చని ఆరోగ్యమంత్రి సత్యేంద్ర జైన్ ఇప్పటికే అంచనా వేశారు. ఒక దశలో ఢిల్లీలో వైద్య సేవలు కేవలం ఢిల్లీవాసులకేనని ముఖ్యమంత్రి కేజీవ్రాల్ ప్రకటించారు. లెఫ్టినెంట్ గవర్నర్ జోక్యంతో ఆ నిర్ణయం అమతలు ఆగిపోయింది.

పరిస్థితి పూర్తిగా చేయిదాటే స్థితి ఏర్పడబోతున్నదని అర్ధమయ్యాక సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభుత్వాలు ఉమ్మడిగా కదలాలని నిర్ణయించాయి. బుధ, గురువారా ల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేజీవ్రాల్, ఉన్నతాధికారులు కరోనా సంక్షోభంపై సమావేశం జరపడం తీవ్రత తెలుపుతోంది. ముమ్మరంగా పరీక్షలు చేయడంవల్లే మహమ్మారి విస్తృతి ఎంతో తెలుస్తుంది. తగిన చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటుంది. తక్కువ సంఖ్యలో పరీక్షలు జరుపుతూ అంతా బాగుందనే తరహాలో వుండిపోవడం వల్ల అది సమసిపోదుకదా ఉన్నకొద్దీ మరింత జటిలమవుతుంది. ఇంతగా విపత్తు ముంచుకొచ్చిన తరుణంలో కూడా ప్రైవేటు ఆసుపత్రులు కరోనా చికిత్సకు ప్రభుత్వాలు నిర్దేశిరచిన ధరలు తమకు గిట్టుబాటుకావని భీష్మించు కున్నాయి. దశాబ్దాలుగా ప్రజారోగ్య రంగాన్ని ప్రభుత్వాలు విస్మరించిన ఫలితంగానే ఈ దుస్థితి ఏర్పడింది. సుప్రీం సూచనల మేరకు దేశమంతటా ఒకే రకమైన ఫీజులు నిర్ణయించి ప్రజలపై భారం పడకుండా చూడాలి. తాజా వచ్చి మందుల ప్రభావంపైనా అధ్యయనం చేసి త్వరగా అందుబాటులోకి తేవాలి. అప్పుడే కరోనాను అరికట్టడంతో పాటు, ప్రజా జీవనాన్ని సాధారణస్థాయికి తేగలం.

సిసి కెమెరాల ఏర్పాటుకు చొరవ

ఖమ్మం,జూన్22(ఆర్ఎన్ఎ): ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల కర్తవ్యమని,నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని సీపీ తఫ్సీర్ ఇక్బాల్ అన్నారు. గ్రామాల్లోని ప్రజలను చైతన్యపరిచి ప్రధాన సెంటర్లల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోనేలా చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం కల్పించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హైల్మెట్ వాడాలని, మద్యం తాగి వాహనాలను నడపవద్దన్నారు. ప్రతీ వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు అందించిన సహాయం మరువలేనిదని అన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

జగిత్యాల,జూన్22(ఆర్ఎన్ఎ): ప్రతి గ్రామంలో హరితహారం, పారిశుధ్య నివారణపై పోటీపడాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.

హరితహారంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు తమ లక్ష్యం ఏరకు విద్యను కొనసాగిస్తూ సమాజ సేవలో కూడా భాగస్వామ్యం కావాలన్నారు. హరితహారంలో భాగస్వాములై గ్రామాల్లో పచ్చదనం నిండేలా ప్రతి ఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. నిరంతరం బీజీగా ఉండే ఈ రోజుల్లో ఖాలీ సమయంలో మొక్కలు నాటాలనీ, పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒకరూ 6 మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు. గ్రామాల్లో వాతావరణంలో మార్పులు వస్తున్నట్లు పేర్కొన్నారు. మొక్కలను నాటడమే కాకుండా సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమంలో అధికారులను, నాయకులను, ప్రజలను భాగస్వాములను చేసినట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు

కరీంనగర్,జూన్22(నేటినిజం ప్రతినిధి): పంచాయతీ రాజ్ చట్టం తర్వాత గ్రామాల అభివృద్ధి వేగవంతం చేసేందుకు కేంద్రంతో కలిసి రాష్ట్రం ఎప్పటికప్పుడు గ్రాంట్లను విడుదల చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర బడ్జెట్ నుంచి కూడా పంచాయతీలకు నేరుగా ప్రతినెలా నిధులు విడుదల చేయాలని సంకల్పించింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొని ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంస్థ నిధులను విడుదల చేసింది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి మొదటి విడతగా విడుదలైన ఈ నిధులు ప్రస్తుతం ఆయా ట్రెజరీల్లో జమ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ నిధులు పంచాయతీలకు ఆర్థికంగా చేయూత నివ్వనున్నాయి. జనాభా ప్రాతిపదికన విడుదలయ్యే ఈ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న ప్రత్యేక కార్యాచరణకు ఉపయోగ పడనున్నాయి. అనేక గ్రామాల్లో 70 శాతానికి పైగా ఆస్థి పన్నులు వసూలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఈ గ్రాంట్లు గ్రామాల సత్వర అభివృద్ధికి దోహద పడుతాయి. దీంతో ఆయా గ్రామాల సర్పంచులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

ఆదిలాబాద్ జిల్లాను సార్థకం చేయాలి: కలెక్టర్

ఆదిలాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): అడవులతోనే జీవజాతులకు మనుగడ ఉంటుందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ శ్రీదేవసేన అన్నారు. హరితహారంలో ప్రజలందరూ భాగస్వాములై ఆదిలాబాద్ జిల్లాకు పూర్వవైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. అడవుల జిల్లాలో కూడా వనాలు అంతరించి పోవడం బాధాకరమని అన్నారు. జిల్లాలో అందుబాటులో ఉన్న అన్ని ప్రాంతాలను పచ్చదనంతో నింపాలని అన్నారు. రైతులకు అనుబంధ మొక్కలను సైతం అటవీశాఖ అధికారులు అందుబాటులో ఉంచారన్నారు. శ్రీగంధం, టేకు, వెదురు మొక్కలను నాటుకుంటే ప్రత్యామ్నాయ ఉపాధిని పొందవచ్చని సూచించారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం చేనేత హస్తకళకు ప్రోత్సాహం అందిస్తున్నదని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. ప్రభుత్వం చేనేత కార్మికులకు ఉపాధి కోసం దసరాకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందన్నారు. కార్మికులకు రుణాలు సైతం ఇస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయవద్దని వైద్య సిబ్బందికి హెచ్చరించారు. దోమల వల్ల మలేరియా, డెంగీ ప్రబలుతాయన్నారు. మొదటగా దోమలు పెరగకుండా ఇంటి పరిసరాల్లో, చెడిపోయిన పాత్రల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం నుంచి ప్రభావిత గ్రామాల్లో ఉచితంగా దోమ తెరలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ వాటిని వినియోగించాలని సూచించారు. వానకాలం అయినందున అధికారులు.. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు

రెండు నెలల చిన్నారిపై తండ్రి దాష్టీకం

తనకు పుట్టలేదన్న అనుమానంతో అఘాయిత్యం

చావుబతుకుల్లో చిన్నారి

కొచ్చి,జూన్22(ఆర్ఎన్ఎ): : రెండు నెలలు నిండని పసిపాపపై కన్నతండ్రి కర్కషంగా వ్యవహరించాడు. ఆమె తనకు పుట్టలేదన్న అనుమానంతో చెంపలపై కొట్టి మంచంపై విసిరేయంతో ఆ చిన్నారి మెదడు దెబ్బతిని చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. కేరళరాష్ట్రంలోని ఎర్నాకుళం జిల్లా అంగమలై మున్సిపాలిటీ పరిధిలో నివాసముండే థామస్ భార్యపై అనుమానం పెంచుకున్నాడు. ఇటీవలే వారికి పాప పుట్టడంతో ఆమె తనకు పుట్టలేదని తరచూ భార్యతో వారించేవాడు. పాపను చేతిలోకి తీసుకున్న ప్రతిసారి చెంపలపై గట్టిగా కొట్టేవాడు. శనివారం రాత్రి పాపను చేతుల్లోకి తీసుకొని మంచంపై విసిరేయడంతో మెదడులో రక్తస్రావమైంది. చిన్నారిని కొలెంచ్చేరి మెడికల్ కళాశాల దవాఖానకు తరలించగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సోమవారం థామస్‌ను అంగమలై పోలీసులు అరెస్టు చేసి బాల నేరస్తుల చట్టం ఐపీసీ 307సెక్షన్ కింద హత్యాయత్నం కేసు నమోదు చేశారు. నేరస్తునికి శిక్షపడేలా అన్ని ఆధారాలను సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జిన్‌పింగ్ దిష్టిబొమ్మ దహనం

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): భారత్, చైనా సరిహద్దులో ఘర్షణలో వీర మరణం పొందిన తెలంగాణ ముద్దుబిడ్డ కల్నల్ బిక్కుమళ్ల సంతోష్ బాబు మృతికి నిరసనగా టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు రవికిరణ్, నెమ్మాది శ్రావణ్ కుమార్ఆ ధ్వర్యంలో హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దేశ వ్యాప్తంగా చైనా వస్తువులను కొనరాదని, ఆ దేశాధ్యక్షుడు జిన్ పింగ్ దిష్టి బొమ్మను టీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో దహనం చేశారు. బై మేడ్ ఇన్ ఇండియా, బాయ్ కాట్ మేడ్ ఇన్ చైనా నినాదాలతో చైనాకు వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నాయకులు తరుణ్, అర్నిత్ రోహిత్, విష్ణు, సాయి మానస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ క్రీడా వేదిక - ఒలంపిక్ ఉద్యమం

(23 జూన్ ప్రపంచ ఒలంపిక్ దినం సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా క్రీడాకారులు కలలు కనే ఉన్నత వేదికగా ఒలంపిక్ క్రీడలు నిలిచాయి. ప్రతి ఆటగాడు ఒలంపిక్ పతకాన్ని జయించాలనే జీవితలక్ష్యాన్ని నిర్ణయించుకొని కఠోర సాధన చేసేందుకు ఉద్యుక్తుడు అవుతాడు. ఒలంపిక్ క్రీడా ఉద్యమానికి 126 సంవత్సరాల పూర్వమే గట్టి బీజం పడింది. పురుషులు, మహిళలు మరియు బాలల్లో క్రీడా స్ఫూర్తిని రగిలించాలనే సదుద్దేశంతో 'పెర్రీ డి కోర్బెటిన్' చోరవతో ప్యారిస్ నగరంలో 23 జూన్ 1894 రోజున 12 దేశాలు నిర్వహించిన సమావేశంలో "అంతర్జాతీయ ఒలంపిక్ కమిటీ(ఐఓసి)"ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి నాలుగేళ్లకు ఒకసారి జరిగే ప్రపంచ ఓలంపిక్ క్రీడలు రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా 1940 మరియు 1944 సంవత్సరాలలో జరుగలేదు. 1948 సంవత్సరంలో లండన్ వేదికగా ఐఓసి అవతరించిన రోజు 23 జూన్‌ను (23 జూన్ 1894లో) "ప్రపంచ ఓలంపిక్ దినం"గా పాటించాలని నిర్ణయించారు. ప్రథమ ఓలంపిక్ దినాన్ని (23 జూన్ 1948) తొమ్మిది జాతీయ ఓలంపిక్ కమిటీ(ఆస్ట్రియా, బెల్జియం, కెనడా, బ్రిటన్, గ్రీస్, పోర్చుగల్, స్విస్, ఉరుగ్వే మరియు వెనుజులా)ల సహకారంతో నిర్వహించారు. 1987లో ఐఓసి పిలుపుమేరకు మె?దటిసారి 45 జాతీయ ఓలంపిక్ కమిటీ (యన్ఓసి)లు "ఓలంపిక్ డే రన్"నిర్వహించాయి. 2006లో 161 యన్ఓసిలు 23 జూన్ రోజున ఓలంపిక్ డే రన్‌ను పెద్ద ఎత్తున జరుపుకున్నారు. ప్రస్తుతం ఐఓసిలో 100 సభ్యులు మరియు 50 గౌరవ సభ్యులు సభ్యత్వాలను కలిగి ఉన్నారు. ఓలంపిక్ డే రన్‌లో అన్ని వర్గాల పిల్లలు, పురుషులు, మహిళలు, వృద్ధులు పాల్గొని క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవడం, ఆరోగ్య సాధనలో క్రీడల పాత్రను అవగాహన చేసుకునే అవకాశాన్ని కల్పిస్తారు. 1.5, 5 లేదా 10 కిలోమీటర్ల ఓలంపిక్ డే రన్‌లో పట్టణాల నుండి పల్లెల వరకు అన్ని వర్గాల, వయస్సుల ప్రజలు చురుకుగా పాల్గొంటున్నారు. ప్రపంచ ఓలంపిక్ దినం సందర్భంగా క్రీడల పట్ల ఆసక్తిని మరియు అవగాహన పెంచడానికి ఆటలు, పరుగులు, ప్రదర్శనలు, సంగీత వేదికలు మరియు సదస్సులు ఏర్పాటు చేస్తారు. 1మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా ఓలంపిక్ దినం పాటించడం జరుగుతోంది. వీటినే 'చలనం'(మువ్), 'నేర్చుకో వడం'(లెర్న్) మరియు 'కనుగొనడ ం'(డి స్కవర్)గా అర్థం చేసుకోవాలి. భౌతిక 'చలనం' (ఓలంపిక్ డే రన్) కలిగిన అన్ని వయస్సుల వ్యక్తులకు క్రీడలలో ఆసక్తి పెరుగుటతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధి స్తుంది. 'నేర్చుకోవడం' అనే రెండవ సూత్రం ద్వారా మానవీయత, విద్య, హెచ్ఐవి నివారణ, అక్రమ మానవ రవాణాను అరికట్టడం, మహిళా సాధికారత, ఆరోగ్య సాధన, పర్యావరణ పరిరక్షణ, సమాజిక అభివృద్ధి, శాంతి స్థాపన, స్నేహభావం మరియు మానవజాతి గౌరవాల లాంటి సామాజిక అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేదిగా ఓలంఒ క్ వేదిక ఉపకరించాలి. 'కనుగొనడం' అనే మూడవ సూత్రం ద్వారా అన్ని వర్గాల ప్రజలలో నూతన క్రీడల పట్ల ఆసక్తిని పెంచే విధంగా క్రీడా వనరులను కల్పించాలి. ప్రపంచ ఓలంపిక్ దినాన్ని ప్రతిచోటా అత్యంత ఉత్సాహంతో జరుపుకోవడం చూస్తున్నాం. ఓలంపిక్ డే రన్‌లో అన్ని దేశాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో స్వచ్ఛందంగా పాల్గొనడం జరుగుతోంది. ఒక్క అమెరికా లోనే 160 మిలియన్ల ప్రజలు స్థూలకాయంతో బాధ పడుతున్నారు. అమెరికాలోని 20 సంవత్సరాల లోపు యువతలో 30 శాతం స్థూలకాయులుగా గుర్తించబడింది. ఐరాస నివేదిక ప్రకారం 237 మిలియన్ల ఆఫ్రికావాసులు పోషకాహార లోపంతో దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడుతున్నారని తేలింది. ప్రపంచ దేశాల ప్రజలు జీవనశైలి వ్యాధులతో (బిపి, డయాబెటిస్, స్థూలకాయంలాంటివి) బాధపడుట వాస్తవంగా కనబడుతోంది. ఓలంపిక్ ఉద్యమం ద్వారా వ్యక్తుల శారీరక - మానసిక - సాంఘీక - ఆధ్యాత్మిక ఆరోగ్యం, క్రీడాస్ఫూర్తి, సంఘీభావం, క్రీడాసక్తి లాంటి పలు అంశాలకు సమాధానాలు దొరుకుట హర్షదాయకం. 1924లో ఏర్పాటైన "భారత ఓలంపిక్ కమిటీ"కి ప్రస్తుతం నరిందర్ బత్రా అధ్యక్షునిగా, రాజీవ్ మెహతా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఈ కమిటీలో వివిధ రాష్ట్రాల 35 సంఘాలు సభ్యులుగా ఓలంపిక్ మరియు ఏసియన్ క్రీడా జట్లను ఎంపిక చేస్తూ, క్రీడలలో శిక్షణను పర్యవేక్షిస్తారు. కరోనా కల్లోలం కారణంగా టోక్యో(జపాన్)లో నిర్వహించనున్న 2020 సమ్మర్ ఓలంపిక్‌ను రద్దు చేయడం జరిగింది. 2022లో జరుగనున్న వింటర్ ఓలంపిక్స్ బీజింగ్ వేదిక కాబోతోంది. ప్రస్తుతం 33 క్రీడల్లో 339 విభాగాలలో ఓలంపిక్ పతకాలు అందించే ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాలలో జిల్లా స్థాయిలో జిల్లా ఓలంపిక్ సంఘాలు ప్రపంచ ఓలంపిక్ దినోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

విద్యాలయాలలో క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తూ, ప్రతి విద్యార్థి తనకు ఇష్టమైన క్రీడను ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. క్రీడాకారులకు శారీరక దృఢత్వం, మానసిక చురుకుదనం, గెలుపుఓటములను సమానంగా స్వీకరించడం, క్రీడలో రాణించి స్థిరపడడం, క్రీడాకారుడుగా కీర్తిని ఆర్జించడం, దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయడం లాంటి అనేక ప్రయోజనాలను ప్రచారం చేయాలి. 2016 రియోలో జరిగిన ఓలంపిక్ క్రీడల్లో భారత్‌కు ఒక సిల్వర్ మరియు ఒక బ్రాంజ్ మెడల్స్ పొంది 67వ స్థానానికి దిగజారడం విషాదకరం. 780 కోట్ల ప్రపంచ జనాభాలో 138 కోట్ల భారతీయులు ఉన్నారు. జనాభా ప్రాతిపదికన చూస్తే ఓలంపిక్ జాబితాలో అగ్రభాగాన ఉండాల్సిన భారత్ పట్టికలో అడుగున ఉండడం అత్యంత బాధాకరం. క్రీడారంగంలో భారత్ అగ్రభాగానికి చేరుటలో మనందరం బాలలకు క్రీడల పట్ల ఆసక్తిని పెంచాల్సిన సమయం ఆసన్నమైందని గమనించాలి. దశాబ్దాల కృషితోనే జాతీయ అంతర్జాతీయ పతకాలు సాధ్యమని నమ్మాలి. రాబోయే రోజుల్లో మన క్రీడాకారులు రాణించాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర
మధుసూదన్ రెడ్డి
99497 00037

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను సక్రమం చేపట్టాలి

హరితహారంలపై నిర్లక్ష్యం తగదు: ఎర్రబెల్లి

జనగామ,జూన్22(ఆర్ఎన్ఎ): గ్రామాల్లో పారిశుధ్య పనుల్లో అలసత్వం వహించే అధికారులపై వేటు తప్పదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హరితహారం, కొవిడ్, పారిశుద్ధ్యం అంశాలపై సంబంధిత అధికారులతో జిల్లా కేంద్రంలో సమీక్ష నిర్వహించారు. పారిశుధ్య పనుల్లో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి గ్రామాల్లో పర్యటించిక పోవడంపై సదరు అధికారిపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో అవరిశుభ్రత నెలకొనడంపై ఆయనను మందలించారు. విధుల్లో అలసత్వం వహించిన ఉద్యోగులను డిస్మిస్ చేయడానికి కూడా వెనుకాడను అని హెచ్చరించారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

పచ్చదన్ పరిశుభ్రతపై జననగామలో జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. చిత్రంలో కలెక్టర్ నిఖిల కూడా ఉన్నారు.

పెట్రోల్ ధరల పెరుగుదలపై నిరసన

న్యూఢిల్లీ, జూన్ 22: గత 15 రోజులుగా వరుసగా పెట్రోల్, డీజిల్ ధరలను దేశీయ చమురు రంగ సంస్థలు పెంచుతున్నాయి. గతంలో నెల వారీగా డైనమిక్ పద్ధతిలో సమీక్షించే చమురు రంగ సంస్థలు ఈ నెల మొదలు రోజు వారీగా ధరలను సమీక్షించి ఆ మేరకు పెంచుతున్నాయి.

ఈ నేపథ్యంలో వరుసగా 15 రోజులకుపైగా పెట్రోల్ ఉత్పత్తుల ధరలను పెంచడంపై కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘమైన నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) సోమవారం ఢిల్లీలో నిరసన తెలిపింది.

తకారుకు తాడు కట్టి లాగుతూ విద్యార్థులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఇదేమీ దోపిడీ అంటూ మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫ్లకార్డులను ప్రదర్శించడంతోపాటు నినాదాలు చేశారు.

అభివృద్ధి కోసం నడుంబిగించాలి

-ప్రతి గ్రామంలో మొక్కలు నాటాలి: జడ్పీ చైర్‌పర్సన్

నల్లగొండ,జూన్22(ఆర్ఎన్ఎ): గ్రామాల అభివృద్ధిని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని హరితహారం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ దీపికా యుగంధర్‌రావు అన్నారు. కొత్త పంచాయతీరాజ్ చట్టం నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తామన్నారు. మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేసి రైతులకు నీటిని అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతినెలా గ్రామ పంచాయతీలకు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 339 కోట్ల నిధులు అందిస్తున్నామని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే బాధ్యులపై వేటు తప్పదన్నారు. గ్రామాల అభివృద్ధికి దాతలు సహకరించాలన్నారు. ఇంటికి 6 మొక్కల చొప్పున గ్రామంలో 10 వేల చెట్లను నాటాలన్నారు. గ్రామసభలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం ప్రజలు నడుచుకుంటే మరిన్ని నిధులు విడుదలకు ప్రభుత్వాన్ఇన కోరవచ్చని అన్నారు. గ్రామానికి ఏమి కావాలో అందరూ కలిసి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులను, అధికారులను నిలదీసి పనులు చేయించు కోవాలని సూచించారు. హరితహారంలో ప్రజల భాగస్వామ్యం తప్పక ఉండాలని, రోడ్ల పక్కన చెట్లను నాటాలని సూచించారు. శ్రమదానంతో గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలే కథానాయకులు కావాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ రంగాలను ముఖ్యమంత్రి అధిక నిధులు కేటాయించారని చెప్పారు. అర్హులైన వారందరికీ రైతుబంధు, రైతుబీమా అందిస్తామని తెలిపారు.

జనగామలో కరోనా కలకలం

అత్యధిక కేసులతో ప్రజల ఆందోళన

జాగ్రత్తలు పాటించాలని ఆదేశించిన కలెక్టర్

జనగామ,జూన్22(ఆర్ఎన్ఎ): జనగామ జిల్లాలో కరోనా విజృంభిస్తున్నది. ఇప్పటికే దాదాపు 30కి పైగా కేసులు గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో జిల్లాలో కలకలం చెలరేగింది. ఇంత పెద్ద ఎత్తున కేసు రావడంతో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. జిల్లా కేంద్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లా లోనే అతిపెద్ద ఫర్టిలైజర్ షాపు యజమానికి కరోనా నిర్ధారణ కావడంతో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు, పోలీసులు దుకాణాన్ని మూసివేసి శానిటైజ్ చేశారు. ఇక్కడి ఎరువులు, మందుల దుకాణానికి జనగామతో పాటు సిద్ది పేట, సూర్యాపేట, వరంగల్ రూరల్ జిల్లా, భువనగిరి జి ల్లాల రైతులు రోజూ వస్తుంటారు. వానకాలం సీజన్ ప్రా రంభం కాగా

తడి, పొడి చెత్తసేకరణలో మారిన ప్రజల దినచర్య

మంత్రి హరీశ్ రావు ప్రత్యేక చర్యలతో మార్పు

గ్రామాల్లోనే ఎరువు తయారు చేసేలా ప్రణాళిక

సిద్దిపేట,జూన్22(ఆర్ఎన్ఎ): చెత్త సేకరణలో సిద్దిపేటలో వినూత్న ప్రయత్నం చేపట్టారు. మంత్రి హరీష్ రావు పర్యవేక్షిస్తూ అదేపనిగా ఆదేశాలు ఇవ్వడంతో ప్రజలు అందుకు అనుగుణంగా నడుచుకుంటున్నారు. తడిపొడి చెత్తను వేరు చేస్తున్నారు. గతంలో తడి, పొడి చెత్తను ఒక్కటిగా సేకరించి ఊరి శివార్లలో ఎత్తిపోసేవారు. కుప్పలు కాగానే కాల్చేవారు. కానీ తాజా పరిస్థితుల్లో చెత్త సేకరణలోనే వినూత్నను పాటిస్తున్నారు. వారానికి నాలుగు రోజులు తడి చెత్త, రెండు రోజులు పొడి చెత్తను సేకరించాలనేది నిబంధన. ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరుచేయడంతోనే ఇది సాధ్యపడుతుంది. అందుకు ప్రజల్లో అవగాహన కల్పిం చేలా మంత్రి హరీశ్‌రావు కొద్దిరోజులుగా ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. తడిచెత్తలో ఒక్క ప్లాస్టిక్ కవర్ కూడా లేకుండా జాగ్రత్తగా సేకరించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఆదర్శవంతమైన కార్యక్రమాలతో రాష్ట్రానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్న సిద్దిపేట నియోజకవర్గంలోని 85 గ్రామాలు మరో కీలక అడుగువైపు నడుస్తున్నాయి. తడిచెత్తను డంపింగ్ యార్డుకు తరలించి కంపోస్టు ఎరువుగా తయారు చేసే పక్రియకు మంత్రి హరీశ్‌రావు దత్తత గ్రామం ఇబ్రహీంపూర్ ప్రజలు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఇదే బాటలో సిద్దిపేటరూరల్ మండలం ఇర్కోడు, అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామాలు పయనిస్తున్నాయి. మరికొన్ని గ్రామాలు ఇప్పుడిప్పుడే ముందడుగు వేస్తున్నాయి. అయితే సిద్దిపేట నియోజకవర్గంలోని 85 గ్రామాలు కూడా పూర్తిస్థాయిలో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరిండమే టార్గెట్‌గా పెట్టుకున్నారు. అందుకే అన్ని గ్రామాల్లోనూ డంపింగ్ యార్డులను నిర్మిస్తున్నారు. రోజు సేకరించిన తడిచెత్తను ఈ యార్డులకు తరలించి 60 రోజుల్లో కంపోస్టు ఎరువుగా మార్చే విధానంపై ఇప్పటికే అవగాహన కల్పించారు. ఎక్కడి చెత్తను అక్కడే సేంద్రీయ ఎరువుగా తయారుచేసే పక్రియకు శ్రీకారం చుట్టాయి. అన్ని గ్రామాల్లోనూ డంపింగ్ యార్డులుండేలా ఎమ్మెల్యే, ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు దిశానిర్ధే శం చేస్తున్నారు. ఇందుకోసం 45 రోజుల గడువు విధించి లక్ష్యం దిశగా సంకల్పించారు. ఆ దిశగా ఆయా గ్రామాల్లో పనులు కూడా మొదలయ్యాయి. మంత్రి హరీశ్‌రావు నిర్దేశిరచిన 45రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో డంపింగ్ యార్డులు పూర్తవ్వాలి. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి. ఇలా సేకరించిన తడిచెత్తతో కంపోస్టు ఎరువును గ్రామంలోనే తయారు చేయాలి. తయారైన సేంద్రీయ ఎరువును గ్రామాల్లో నాటిన మొక్కకు జీవంగా అందించాలి. ఇలా 85 గ్రామాల నడుమ పోటీ వాతావరణాన్ని నెలకొన్నది. విధించిన గడువులోగా లక్ష్యం దిశగా గ్రామాలన్నీ దూసుకెళ్లాలని స్వచ్ఛత పోటీకి శ్రీకారం చుట్టారు. ఇలా ముందడుగు వేసిన గ్రామాలకు ప్రోత్సాహకాలను కూడా అందించేందుకు మంత్రి సిద్ధంగా ఉన్నారు. మరోవైపు ఈ కార్యక్రమంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి నిరంతరం పర్యవేక్షించడంతో ప్రజలు కూడా అందుకు మానసికంగా సిద్దపడ్డారు.

డ్రోన్ కెమెరాల వినియోగానికి కాదేది అనర్హం అంటూ ముందుకుసాగుతున్నారు

- కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు

టెక్నాలజీ వినియోగంలో విభిన్నకోణాలు ఆవిష్కరణ

ప్రతి ఆధునికి సాంకేతిక పరికరం వినియోగంపై పరిపూర్ణమైన అవగాహన

కరీంనగర్,జూన్22(నేటినిజం ప్రతినిధి): డ్రోన్‌కెమెరాల వినియోగానికి కాదేది అనర్హం అని నిరూపిస్తున్నారు కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు. తాము శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితంకాదు అన్నింటా టెక్నాలజీని వినియోగిస్తూ ముందుకుసా గుతున్నామంటూ నిరూపిస్తున్నారు. టెక్నాలజీవినియోగంలో తమకుతామేసాటిగా నిలుస్తూ వస్తున్న పోలీసులు ఇప్పుడు మరోకోణంలో ముందుకుసాగుతున్నారు.

ఇప్పటివరకు శాంతిభద్రతల పరిస్థితులను అంచనావేసేందుకు సిసికెమెరాలు, డ్రోన్‌కెమెరాలు, కమాండ్‌కంట్రోల్ వాహనాలను వినియోగిస్తూ వచ్చిన కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు భవిష్యత్‌తరాలను దృష్టిలో ఉంచుకుని పోలీస్‌శాఖ చేపడుతున్న మియావాకి పద్ధతిలో చిట్టడవులు పెంపకం, హరితహారంలాంటి కార్యక్రమాలను కూడా డ్రోన్‌కెమెరాల ద్వారా పరిశీలించిన పోలీసులు తాజాగా ప్రస్తుత వానాకాలం ను దృష్టిలో ఉంచుకుని పోలీస్‌శాఖకు చెందిన స్థలాలు, పోలీస్‌స్టేషన్లు, వివిధ అధికారుల కార్యాలయాలు, వర్షంప్రభావంతో కురుస్తున్నాయా? వరదనీటి నిల్వలు పేరుకపోయి సీజనల్‌వ్యాధులు ప్రబలేందుకు ప్రమాదాలు పొంచిఉన్నాయా? అనే పరిస్థితులను అంచనావేయడంతోపాటు వెంటనే మరమ్మతులు చేపట్టాల్సిన భవనాలు,ప్రాంతాలను గుర్తించేందుకు డ్రోన్‌కెమెరాలను వినియోగిస్తున్నారు. శుక్రవారం నాడు సాయంత్రం, శనివారం నాడు పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్‌లోని కమిషనరేట్‌కేంద్రం, గోదాంగడ్డవద్ద క్వార్టర్లలో వర్షద్వారా నిలిచిఉన్న నీటిని యుద్ధప్రాతిపదికపై తొలగించడంతోపాటు కురుస్తున్న భవనాల మరమ్మతులు చేపట్టేచర్యలకు శ్రీకారం చుట్టారు. గాలిదుమారం ద్వారా కూడా పొంచిఉండే ప్రమాదాలను గుర్తించి కరెంటు తీగలకు ఆనుకుని ఉన్న వృక్షాల కొమ్మలను తొలగిస్తున్నారు.

కమిషనరేట్‌వ్యాప్తంగా డ్రోన్‌కెమెరాలను వినియోగిస్తాం

శాంతిభద్రతల పరిరక్షణ చర్యలతోపాటు పోలీస్‌శాఖకు చెందిన స్థలాలు, భవనాలు వర్షాల ప్రభావంతో ఏదైనా ప్రమాదాలు, ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయా? అనే కోణంలో ముందస్తు చర్యల్లో భాగంగా కమిషనరేట్ వ్యాప్తంగా డ్రోన్‌కెమెరాలను వినియోగించనున్నామని పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు. పోలీస్‌శాఖ టెక్నాలజీవినియోగంతో ముందుకుసాగుతోందని, ఈ టెక్నాలజీని పరిపూర్ణమైనస్థాయిలో వినియోగించుకునేందుకు ఆసక్తితో వివిధ రకాల చర్యలను తీసుకోవడం జరుగుతున్నది. డ్రోన్‌కెమెరాలను ఇప్పటి వరకు శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో భాగంగా పరిస్థితులను సమీక్షించేందుకు వినియోగించడంతోపాటు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, బహిరంగప్రదేశాల్లో మద్యంసేవిస్తున్న వారిని నియంత్రించేందుకు వినియోగించిన విషయం విదితమే. తాజాగా పోలీసులు భవిష్యత్‌తరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న చిట్టడవుల పెంపకం, హరితహారం, పలుప్రజాహిత కార్యక్రమాల నిర్వాహణ, వాటి పరిస్థితులను సమీక్షించేందుకు ఈ డ్రోన్ కెమెరాలను వినియోగించనున్నారు. టెక్నాలజీ వినియోగంతో తీసుకుంటున్న ప్రతిచర్యల్లోనూ కమిషనరేట్ పోలీసులు సఫలీకృతులవడం ఆహ్వానించదగిన పరిణామం.

భవనాలకు మరమ్మతులు, ఆటంకంగాఉన్న వృక్షాల తొలగింపులో జాగ్రత్తలను పాటించాలి

కమిషనరేట్‌వ్యాప్తంగా చేపడుతున్న వివిధ రకాల మరమ్మతులు, విద్యుత్ సంఘరాకు ఆటంకంగా ఉండే వృక్షాల కొమ్మలను తొలగించే చర్యలు గోడలపై మొలిచిన మొక్కలు తిరిగి పెరగకుండా వివిధ రకాల రసాయనాల వినియోగం సందర్భంగా నిపుణుల సూచనల మేరకు జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం నాడు కమిషనరేట్ కేంద్రంలో జరుగుతున్న వివిధరకాల మరమ్మతుల పనులను ప్రత్యక్షంగా పరిశీలించి తగు సలహాలు,సూచనలు చేశారు.

అమరావతి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి బొత్స

గుంటూరు,జూన్22(ఆర్ఎన్ఎ): మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం రాజధాని ప్రాంతంలో పర్యటించారు. నిర్మాణంలో ఉన్న ఆల్ ఇండియా సర్వీస్ క్వార్టర్స్, ఎన్జీవో, హెచ్‌ఓడీస్ టవర్స్, జడ్జిల క్వార్టర్స్‌లను ఆయన పరిశీలించారు. అధికారులు ఈ సందర్భంగా నిర్మాణపు పనులను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి బొత్స సీఆర్డీఏ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమావేశం అయ్యారు.

.మహబూబాబాద్ జడ్పీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్. చిత్రంలో కలెక్టర్ గౌతం కూడా ఉన్నారు.

జలమే మానవాళికి బలం

జలసంరక్షణకు ప్రతి ఒక్కరూ కదలాలి

మొక్కలు నాటి ఆదర్శంగా నిలవాలి: కలెక్టర్

మహబూబాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): జలమే జీవనం అని, జలం లేనిదే జీవనం లేదని కలెక్టర్ గౌతం అన్నారు. జలశక్తి అభియాన్ లక్ష్యాన్ని గ్రామస్థాయి నుంచి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో గ్రామం, మండల, జిల్లా కమిటీల ద్వారా రైతులు, ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు తగు పర్యవేక్షించ నున్నట్లు తెలిపారు. గతంలో బావులు, కాల్వల నీటి ద్వారా వ్యవసాయం చేసే వారని సాంకేతికత పెరగడం వల్ల రానురాను బోరుబావులు ఎక్కువవడంతో భూగర్భ జలాలు అడుగంటాయన్నారు. ప్రతీ ఇంటికి ఇంకుడుగుంత, చెక్‌డ్యాం, ఫాంపాండ్స్ నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి తక్కువ నీటితో దిగుబడి సాధించాలని రైతులకు సూచించారు. హరితహారం లో భాగంగా కోట్లాది మొక్కలు నాటడం వల్ల భవిష్యత్‌లో ఇది ఎంతో ప్రయోజనం కల్పిస్తుందని అన్నారు. జల సంరక్షణ, పొదుపుగా వినియోగించడంపై జిల్లా యంత్రాంగం సమష్టిగా పని చేస్తోందన్నారు. ఇదిలా వుంటే గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయి నుంచి ప్రతీ వ్యక్తిలో చైతన్యం పెరగాలని పిలుపునిచ్చారు.జిల్లాలో నీటి ఎద్దడి గల గ్రామాన్ని నీటి మిగులు గ్రామంగా మార్చడం లక్ష్యం అన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి, నర్సింహులపేట, తొర్రూరు, పెద్దవంగర, మరిపెడ మండలాల్లోని పలు గ్రామాల్లో భూగర్భ జలాల శాతం ప్రమాదకర పరిస్థితికి చేరుకోవడాన్ని గుర్తించి రెండున్నర నెలల పాటు నీటి సంరక్షణ చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో వాటర్‌షెడ్‌లు, ఇంకుడుగుంతలు, ఫాంపాండ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మన సంపాదన మొత్తం నీరు కొనుగోలుకు ఖర్చయ్యి, ఆర్థిక సమస్య ఏర్పడనుందన్నారు. సంప్రదాయ నీటి వనరులను సద్వినియోగం చేసుకుని బోర్లు, బావుల్లో జలాల నిల్వలను పునరుద్ధరించు కోవాలన్నారు. మహిళలు నీటి సంరక్షణతో పాటు పొదుపుగా వాడుకోవాలని సూచించారు. తొర్రూరు కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డాయని, వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న విలువైన స్థలాలను గ్రామరెవెన్యూ పెంచడానికి ఉపయోగించాలని సూచించారు. ప్రభుత్వ భూ పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశామని, ఇవి ప్రతినెలా సమావేశమై ప్రభుత్వ స్థలాలపై సమీక్షించి నివేదికలు అందించాలన్నారు. తొర్రూరు, అమ్మాపురం రోడ్డులోని టాయిలెట్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వివిధ శాఖలకు కేటాయించిన స్థలాలను వినియోగించుకోకపోతే స్వాధీనం చేసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

కార్యాలయాల్లో కరోనా కట్టడి చర్యలు

-ప్రజలు భౌతిక దూరం పాటించి వచ్చేలా నిబంధనలు

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): కరోనా నివారణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విధి నిర్వహణలో 50 శాతం సిబ్బంది మాత్రమే పాల్గొనాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో జిల్లాల్లో అన్నికార్యాలయాల్లో అందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. కరోనా కట్టడిలో భాగంగా మండల, జిల్లా స్థాయి కార్యాలయాల్లో ప్రజలను కట్టడి చేయనున్నారు. అధికారులు, సిబ్బందిని కార్యాలయ ఆవరణలో ఉంచి ప్రజలు, రైతులనుంచి వచ్చే సమస్యలను పరిష్కరించేట్లు ఏర్పాటు చేశారు. సమస్యలపై వచ్చే ప్రజలకు వీఆర్‌వోలను కార్యాలయం ఆవరణలోనే అందుబాటులో ఉంచి సమస్య సత్వర పరిష్కారానికి తహసీల్దార్లు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

భౌతికదూరం పాటించేందుకు సందర్శకులకు కార్యాలయం ఆవరణలో వలయాలు ఏర్పాటుచేశారు. బెంచీలపై దూరం.. దూరంగా నెంబర్లు నిర్దేశిరచి వారు కూర్చునేందుకు ఏర్పాట్లు చేశారు. అంతేగాక కార్యాలయం ఆవరణలో శానిటైజర్లతో చేతులు శుభ్రం చేసుకుని వచ్చేట్లు ఏర్పాట్లు చేశారు. వాహనాలను కార్యాలయం ప్రాంగణంలోకి రాకుండా నివారించారు. ఒక్కొక్కరుగా కార్యాలయానికి వచ్చేట్లు అందులోనూ వారికి థర్మల్ స్కానర్‌తో ఉష్ణోగ్రతను పరీక్షిస్తున్నారు. కిటికీల ద్వారా ప్రజలకు అధికారులు సత్వరమే పరిష్కారం చూపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కార్యాలయాల్లో ప్రతిరోజూ కార్యాలయం ఆవరణను సోడియం హైపోక్లోరైడ్‌తో పిచికారీ చేయించి శానిటైజ్ చేయిస్తున్నారు. విధినిర్వహణలోని అధికారులు, సిబ్బందితోపాటు ప్రజలు మాస్కులు తప్పక ధరించి కార్యాలయానికి రావాలని, భౌతికదూరం పాటించాలని కోరుతూ.. జ్వరంతో వచ్చే వారిని కార్యాలయం ఆవరణలోకి రాకుండా నిలువరిస్తున్నారు. కరోనా కట్టడికి అందరు తమకు తోడ్పాటు అందించాలని కోరుతున్నారు.

ఉపాధి నిధులతో రైతుకల్లాల నిర్మాణాలు

కెసిఆర్ నిర్ణయంతో మారనున్న పరిస్థితి

రైతులకు మేలు చేసేలా కల్లాలకు రూపకల్పన

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): ఉపాధి హామి పథకంతో గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పని కల్పించడంతో పాటు రైతుల కష్టాలను తీర్చేలా ప్రభుత్వం పథకాన్ని రూపొందించింది. ఉపాధి హామి పథకం నిధులతో ధాన్యం ఆరబోసుకునేందుకు ఊరూరా కల్లాలను నిర్మించాలని తలపెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా 750 కోట్ల రూపాయలు వెచ్చించి లక్ష కల్లాలను నిర్మించేందుకు వీలుగా ప్రభుత్వం పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో ధాన్యం ఆరబోసుకునే స్థలాలు లేక రోడ్లపైనో మార్కెట్ యార్డుల్లోనో వాటిని పోసి అష్టకష్టాలు పడుతున్న రైతులకు ఆ వెతలు తీరనున్నాయి. కల్లాల నిర్మాణం విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు అందాయి. కాళేశ్వరం ప్రాజెక్టు నీరు అందుబాటులోకి రావడం ప్రాజెక్టుల్లో జల వనరులు పెరగడంతో వరి ధాన్యం దిగుబడి వచ్చింది. ఈ ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన ప్లాట్‌ఫారంలు లేక పోవడంతో తారు, సిమెంట్ రోడ్లపై ధాన్యాన్ని ఎండబెట్టే వారు. వాహనాలు వస్తున్న సందర్భంలో కొంత మేరకు ధాన్యాన్ని రైతులు నష్ట పోయే వారు. నేరుగా పంట పొలాల నుంచి కొనుగోలు కేంద్రాలకు మార్కెట్ యార్డులకు ధాన్యం తీసుకు వచ్చి అవి ఎండేంత వరకు అక్కడే పడిగాపులు గాసే వారు. ఇలాంటి పరిస్థితిని నివారించడంతోపాటు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఊరూరా ఉపాధి హామి నిధులతో కల్లాలను నిర్మించాలని భావించింది. ఆ నిర్ణయం మేరకు అన్ని జిల్లాల్లో కల్లాలను నిర్మించనున్నారు. ఈ మేరకు పలుచోట్ల స్థల సేకరణ కూడా చేపట్టారు. మూడు సైజుల్లో ఈ కల్లాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 50 చదరపు మీటర్ల కల్లానికి 56 వేల రూపాయలు, 60 చదరపు మీటర్లు కల్లానికి 68 వేల రూపాయలు, 75 చదరపు మీటర్లు కల్లానికి 85 వేల రూపాయలు అంచనా వ్యయంగా నిర్ణయించారు. ఐదెకరాల లోపు భూమి ఉన్న రైతులు సెల్ఫ్ హెల్ప్ గ్రూపు సభ్యులు ఈ కల్లాలను నిర్మించుకునేందుకు అర్హులు. బీసీ, ఓసీ వర్గాలకు చెందిన రైతులు కల్లాల అంచనా వ్యయంలో తమ వంతుగా పది శాతం కంట్రిబ్యూషన్ చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ రైతులు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు. రైతులు ముందుగా నిర్మాణ పనులను ప్రారంభించి రెండు విడతలుగా డబ్బును ప్రభుత్వం నుంచి పొందే అవకాశం కల్పించారు. తమ సొంత స్థలాల్లో కల్లాలను నిర్మించదలచుకున్న రైతులు క్లస్టర్ స్థాయిలో వ్యవసాయ విస్తరణాధికారికి మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులు స్వీకరణ అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల వ్యవసాయాధికారి, ఉపాధి హామి పథకం సహాయ ప్రాజెక్టు అధికారి క్షేత్ర పరిశీలన జరిపి కల్లం నిర్మించదలుచుకున్న రైతు నుంచి అంగీకార పత్రాన్ని తీసుకుంటున్నారు. అనంతరం వారు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ద్వారా జాబితాను కలెక్టర్‌కు పంపిస్తారు. కలెక్టర్ మండలాల వారీగా స్థానిక అవసరాలను బట్టి కల్లాల నిర్మాణానికి మంజూరు నిస్తారు. నిర్ణీత కల్లాల సంఖ్యకు మించి దరఖాస్తులు వస్తే లాటరీ ద్వారా రైతులను ఎంపిక చేస్తారు. లబ్దిదారుల ఎంపిక పూర్తి అయిన తర్వాత వ్యవసాయ విస్తరణాధికారి, ఉపాధి హామీ ఏపీవో, సాంకేతిక సహాయకుడు గ్రామాలకు వెళ్లి కల్లాలు నిర్మించదలచిన స్థలం కొలతలు తీసుకుని అంచనాలను సిద్ధం చేసి వర్క్ ఆర్డర్ ఇస్తారు.

కరోనాపై ఆందోళనలకు బిజెపి పిలుపు

ఎక్కడికక్కడే నేతలను అరెస్ట్ చేసిన పోలీసులు

అఖిలపక్షం ఏర్పాటు చేయాలన్న బండి సంజయ్

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): కరోనా కట్టడిలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందంటూ బీజేపీ ఆరోపిస్తూ నిరసనలకు పిలుపు ఇచ్చింది. కోటి ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ధర్నాకు బీజేపీ పిలుపు ఇచ్చింది. రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌తోపాటు ఇతర నాయకులు పాల్గొనాలంటూ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా బీజేపీ నేతలను ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు చేసారు. ఉదయం నుంచే ఆయా నాయకులను వారి ఇళ్లవద్దనే అడ్డుకున్నారు. జూబ్లిహిల్స్‌లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి, మల్కజ్‌గిరిలో ఎమ్మెల్సీ రామచంద్రరావును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయితే బండి సంజయ్ మాత్రం పోలీసులకు చిక్కకుండా బయటకు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో కోటీలోని ప్రభుత్వ ఆస్పత్రి వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. ఇప్పటికే ఆస్పత్రి వద్దకు చేరుకున్న బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. కోఠిలోని కరోనా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ముట్టడించేందుకు యత్నించిన తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఆయన వెంటఉన్న బీజేపీ కార్యకర్తలను కూడా అదుపులోకి తీసుకున్నారు. కరోనా చికిత్సను ఆరోగ్యశ్రీలో చేర్చాలని, రాష్ట్రవ్యాప్తంగా కోవిడ్ టెస్టుల సంఖ్య పెంచాలని ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీలు భర్తీ చేయాలని అన్నారు. పీపీఈ కిట్లు, మాస్కులు కూడా లేవని డాక్టర్లు ధర్నాలు చేశారు... సీఎం కేసీఆర్, మంత్రులు జోకర్ల లాగా మారారని ఆగ్రహం వ్యక్తం చేసారు. హెల్త్ బులెటిన్ కూడా ఇష్టం వచ్చినట్లు విడుదల చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. కేంద్రం రాష్ట్రానికి చేసిన సాయంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కరోనా పరీక్షలు చేయటంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లక్షల్లో కరోనా పరీక్షలు చేస్తోంటే.. తెలంగాణలో వేల సంఖ్యలో కూడా చేయలేదని సంజయ్ విమర్శించారు. కరోనా కట్టడిపై ప్రభుత్వ పెద్దలతో చర్చకు సిద్ధమన్నారు. కరోనా అంటే.. ఓనర్లకు, క్లీనర్లకు మధ్య యుద్ధం కాదని మంత్రి ఈటల గుర్తుంచుకోవాలన్నారు. జేపీ నడ్డా నిజాయితీని ప్రశ్నించే హక్కు మంత్రులకు లేదన్నారు. అబద్దాల ముఖ్యమంత్రి కేసీఆర్ తన అహాన్ని వీడి.. వైద్యులు, పోలీసులను కాపాడాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

కరీంనగర్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో

అంతర్జాతీయ యోగా కార్యక్రమానికి విశేష స్పందన

కరీంనగర్,జూన్22(నేటినిజం ప్రతినిధి): అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం నాడు పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన యోగా కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పోలీస్‌శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన 500 మందిపోలీసులు సామాజికదూరాన్ని పాటిస్తూ పాల్గొన్నారు.

ఉదయం 6:15గంటల నుండి 7:30గంటల వరకు ఈ యోగా కార్యక్రమం జరిగింది. కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమలాసన్‌రెడి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శారీరక,మానసిక ధృఢత్వాన్ని పెంపొందించేందుకు యోగ దోహదపడుతుందన్నారు. మనదేశంలో పుట్టిన యోగాను నిర్లక్ష్యం చేయడం సరైందికాదని, పాశ్చాత్యదేశాలు యోగా సాధనకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నాయని చెప్పారు. కుల,మత వర్గ విభేదాలకు అతీతంగా యోగ సాధన చేసేందుకు ప్రజలు ముందుకురావాలని పిలుపునిచ్చారు. ఒత్తిడిని అధిగమిస్తూ మానసికోల్లాసాన్ని పొందేందుకు యోగా సాధన అత్యుత్తమమార్గమని సూచించారు. యోగా,ధ్యానం సాధనలను ప్రతి పౌరుడు దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని చెప్పారు. యోగ సాధన ద్వారా పలు దీర్ఘకాలిక వ్యాధులు నియంత్రణలో ఉంటాయని తెలిపారు. దినచర్యలో భాగంగా ప్రతిరోజు చేస్తున్న వ్యాయామంతోపాటు ప్రతి శనివారం వ్యాయామం పూర్తయిన తర్వాత ఒకగంట సమయం యోగ నిర్వాహణ కోసం ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి జి చంద్రమోహన్(పరిపాలన), ఏసిపిలు విజయసారధి, శ్రీనివాస్, ఎస్‌బిఐ ఇంద్రసేనారెడ్డి, టౌన్ ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్, లక్ష్మణ్‌బాబు, విజ్ఞాన్‌రావు, ఆర్ఐలు మల్లేశం,జానిమియా,శేఖర్,మురళీలతోపాటుగా వివిధ విభాగాలకు చెందిన అన్నిస్థాయిలకు చెందిన పోలీసులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారె మహోత్సవం

-అమ్మవారికి తొలి సారెను సమర్పించిన మంత్రి వెల్లంపల్లి

విజయవాడ,జూన్22(ఆర్ఎన్ఎ): ఇంద్రకీలాద్రిపై ఆషాఢ సారె మహోత్సవం ప్రారంభమైంది. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి తొలి ఆషాడమాస సారెను దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆషాడ మాస సారెను దేవస్థానం తరపున అందజేయటం ఆనందంగా ఉందన్నారు. ఆషాఢంలో ప్రతి ఏడాది పక్క రాష్ట్రాల నుంచి కూడా వచ్చి అమ్మవారికి సారె సమర్పిస్తారన్నారు. కరోనా క్రమంలో నిబంధనలు పాటించాలని భక్తులకు ఆయన విజ్ఞప్తి చేశారు. జూలై- 20వ తేదీ వరకు ఆషాఢ సారె మహోత్సవం కొనసాగుతుందని దుర్గ గుడి ఈవో సురేష్‌బాబు తెలిపారు. సారె సమర్పించడానికి వచ్చే భక్తులు ముందుగా ఆన్ లైన్లలో బుకింగ్ చేసుకోవాలని సూచించారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు మాత్రమే అమ్మవారికి సారె సమర్పించాలని వెల్లడించారు. భక్తులు తప్పనిసరిగా సామాజిక దూరం పాటించి, మాస్కులు ధరించాలని కోరారు. గుంపులు గుంపులుగా రావొద్దని భక్తులకు ఈవో సూచించారు.

రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు తయారుచేయాలి : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్,జూన్22(ఆర్ఎన్ఎ): వీధుల్లో రోడ్లు, డ్రైనేజీలు లేని చోట నిర్మాణానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన మహబూబ్‌నగర్‌లోని సంతోష్‌నగర్ కాలనీలో వీధివీధి తిరిగి రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికులతో మాట్లాడుతూ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఏది తక్కువైనా తమకు తెలియజేయాలని సూచించారు. అదే విధంగా పట్టణంలోని మోటర్ లేన్ వద్ద రూ. 20 లక్షలతో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆ తరువాత లీడ్ బ్యాంకర్ల డీసీసీ/ డీఎల్ఆర్‌సీ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

అగ

పోలీసు శిక్షణ కళాశాల(పిటిసి)లో 25వేల మొక్కల పెంపకానికి శ్రీకారం

-హరితహారం కార్యక్రమం మొక్కల పెంపకం పండుగగా జరుపుకోవాలి

కరీంనగర్,జూన్22(నేటినిజం ప్రతినిధి): కరీంనగర్‌లోని పోలీసు శిక్షణ కళాశాల(పిటిసి)లో హరితహారం, మియావాకి పద్ధతిలో చిట్టడవుల పెంపకానికి కమిషనరేట్ పోలీస్‌శాఖ శ్రీకారం చుట్టింది. ఈనెల 25నుండి ప్రారంభకానున్న హరితహారం కార్యక్రమంలో 50వేల మొక్కల పెంపకం లక్ష్యంగా పోలీస్‌శాఖ ముందుకుసాగుతున్నది. ఇందులో భాగంగా ముదస్తు చర్యల్లో సోమవారం నాడు ఏర్పాటైన మొక్కల పెంపకం కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి ప్రారంభించారు.

హరితహారం, మియావాకి పద్ధతిలో చిట్టడవులు పెంపకానికి 25వేల మొక్కలను పిటిసిలో నాటనున్నారు. కమిషనరేట్ పోలీసుల సహకారంతో పిటిసి అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మొక్కల పెంపకం పండుగగా భావించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌తరాలకు ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించడం కోసం పోలీస్‌శాఖ మొక్కలు పెంపకానికి ప్రత్యేక(ప్రాధాన్యతనిస్తున్నదని పేర్కొన్నారు. వాతావరణం సమతుల్యంగా ఉండేందుకు మొక్కల పెంపకమే ఏకైకమార్గమని సూచించారు. 2017నుండి ఇప్పటి వరకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో 45వేలకు పైగా మొక్కలను నాటి సంరక్షించడం జరిగిందని వివరించారు. మొక్కల నాటేందుకు ఆసక్తిచూపడానికి పరిమితం కావద్దని వాటిని సంరక్షించే చర్యలు తీసుకున్నప్పుడే సంకల్పం నెరవేరుతుందని చెప్పారు. పోలీసుల నాటిన ప్రతిమొక్కను సంరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామూహికంగా మొక్కలపెంపకం ద్వారా చిట్టడవులు ఏర్పడుతాయని, జపాన్‌కు చెందిన వృక్షశాస్త్రవేత్త మియావాకి, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాంల ప్రవర్‌పాయింట్ ప్రజెంటేషన్లతో ప్రేరేపితమై పోలీస్‌శాఖ భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. పిటిసి ఆవరణలో నాటుతున్న ప్రతిమొక్కను సంరక్షించే చర్యల్లో భాగంగా డ్రిప్‌విధానం ద్వారా నీరందించడం, ట్రీగార్డుల ఏర్పాటు, ఆమొక్కలు సరైన దిశలో ఎదిగేందుకు సపోర్ట్‌అందించేందుకు వెదురుకర్రలనుసైతం కమిషనరేట్ తరపున అందజేస్తామని ఆయన హామీఇచ్చారు. అడిషనల్ డిసిపి(పరిపాలన), పిటిసి ఇంఛార్జి ప్రిన్సిపాల్ జి చంద్రమోహన్ చూపిన ఆసక్తి, ఉత్సాహంతో పిటిసిలో మొక్కల పెంపకానికి తాముపూర్తిస్థాయిలో సహకరిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో మైలురాళ్ళను దాటడంకోసం ఆయనపడే తపనను ఇతర పోలీసుఅధికారులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పిటిసి ఇంఛార్జి ప్రిన్సిపాల్, అడిషనల్ డిసిపి(పరిపాలన)జి చంద్రమోహన్ మాట్లాడుతూ పోలీసు శిక్షణ కళాశాల(పిటిసి)లో 25వేల మొక్కల పెంపకానికి పోలీస్ కమిషనర్ పరిపూర్ణమైనస్థాయిలో సహకారం అందిస్తారని తాము ఊహించలేదన్నారు. పోలీస్ కమిషనర్ అడుగుజాడల్లో నడిచి 25వేల మొక్కలను నాటి సంరక్షించే బాధ్యతలను 100శాతం నిర్వహిస్తామని చెప్పారు.

పోలీస్ కమిషనర్ పిటిసి ఆవరణలో నాటబడుతున్న మొక్కలను పరిశీలిస్తూ, తగు సూచనలు చేశారు.వర్షాలతో వరదలు వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాలను సైతం పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. ఈ కార్యక్రమంలో పిటిసి వైస్-ప్రిన్సిపాల్ రవికుమార్, డిఎస్‌పి చంద్రయ్య, ఏసిపిలు అశోక్, శంకర్‌రాజు,శ్రీనివాస్,మదన్‌లాల్, శివభాస్కర్, ఎస్‌బిఐ ఇంద్రసేనారెడ్డి, ఇండోర్ విభాగం ఇన్స్‌పెక్టర్(పరిపాలన)సిహెచ్ హనోక్, ఇతర ఇన్స్‌పెక్టర్లు, ఇండోర్, అవుట్‌డోర్ విభాగాలకు చెందిన అధికారులు, ట్రైనీకానిస్టేబుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

కరోనా మరణాల్లో మహిళలదే పైచేయి

-జాన్స్ హాప్కిన్స్ గ్రూపు స్టడీ

న్యూఢిల్లీ,జూన్22(ఆర్ఎన్ఎ): ప్రపంచ అంతా ఒకటైతే .. మన దేశం మాత్రం మరోలా ఉంది. చాలా వరకు ప్రపంచదేశాల్లో కోవిడ్19 వల్ల పురుషులు ఎక్కువ శాతం చనిపోతున్నారు. ఇటలీ, చైనా, అమెరికా లాంటి దేశాల్లో పురుషులకే ఎక్కువ స్థాయిలో కరోనా వైరస్ సంక్రమించింది. మరణాల్లోనూ పురుషుల సంఖ్యే అధికంగా ఉన్నది. కానీ భారత్‌లో మాత్రం దీనికి భిన్నంగా మరణాలు ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. కరోనా మరణాలపై స్త్రీ, పురుషుల తేడాను స్టడీ చేసినట్లు జాన్స్ హాప్కిన్స్ బ్లూమ్‌బర్గ్ శాస్త్రవేత్త సబ్రాక్లెన్ తెలిపారు. భారత్‌లో ఎక్కువ శాతం మంది పురుషులకు వైరస్ సంక్రమిస్తున్నదని, కానీ మరణాల్లో మాత్రం ఎక్కువ శాతం మహిళలే ఉంటున్నారని ఆ స్టడీలో వెల్లడించారు. మే 20వ తేదీ వరకు జరిగిన పరిణామాలను జాన్స్ హాప్కిన్స్ గ్రూపు స్టడీ చేసింది. దాంట్లో భారత్‌లో 3.3 శాతం మహిళలు వైరస్ సంక్రమణతో మరణిస్తున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. ఇక పురుషుల్లో మరణాలు రేటు కేవలం 2.9 శాతం ఉన్నట్లు పేర్కొన్నారు. 40 నుంచి 49 ఏళ్ల ఏజ్ గ్రూపులో.. వైరస్ సంక్రమించిన మహిళల్లో 3.2 శాతం మంది మరణిం చారు. అదే పురుషుల్లో 2.1 శాతం మరణాలు ఉన్నట్లు పరిశోధకులు చెప్పారు. 5 ఏళ్ల నుంచి 19 ఏళ్ల వయసులో ఆడవాళ్లు మాత్రమే చనిపోయినట్లు నిర్ధారించారు

ఆగని పెట్రో ధరల బాదుడు

వరుసగా 16వరోజూ పెరిగిన ధరలు

న్యూఢిల్లీ,జూన్22(ఆర్ఎన్ఎ): కరోనా కేసులతో పోటిపడుతున్నట్లుగా పెట్రో ధరల పెంపు కొనసాగుతూనే ఉన్నది. వరుసగా 16వ రోజూ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ దేశీయ చమురు కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెట్రోల్, డీజిల్ ధరలను 33 పైసలు, 58 పైసల చొప్పున పెంచడంతో రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.79.56కు, డీజిల్ ధర రూ.78.85కు చేరాయి. ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ.86.36, డీజిల్ ధర రూ.77.24, కోల్‌కతాలో పెట్రోల్ రూ.81.27, డీజిల్ రూ.74.14కు పెరిగాయి.

ఆదివారం పెట్రోల్‌పై 35 పైసలు, డీజిల్‌పై 60 పైసల చొప్పున పెంచాయి. జూన్ 7వ తేదీ నుంచి వరుసగా పెట్రో ధరలను పెంచుతుండటంతో ఇప్పటివరకు లీటర్ పెట్రోల్‌పై రూ.8.30, డీజిల్‌పై రూ.9.22పైసలు అధికమయ్యాయి. దేశంలో గతంలో పెట్రోల్, డీజిల్ ధరలను ప్రతి 15 రోజులకు ఒకసారి పెంచే విధానం అమల్లో ఉన్నది. అయితే ఈ విధానాన్ని 2017 జూన్‌లో కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా ప్రతిరోజు ఉదయం 6 గంటలకు పెట్రో ధరలను సమీక్షించుకునేల చమురు కంపెనీలకు ప్రభుత్వం స్వేచ్ఛను కల్పించింది. దీంతో ప్రతి రోజు పెట్రో ధరల్లో మార్పులు చోటుచోసుకుంటున్నాయి.

పూడికత పనుల్లో ఉపాధి పథకం

వ్యవసాయానికి జోడింపుతో మంచిఫలితాలు

మిషన్ భగీరథలో లోపాలు లేకుండా చూసుకోవాలి: సత్యవతి

మహబూబాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకం కింద కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం సంతోషంగా ఉందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఇదొక గొప్ప కార్యక్రమంగా అభివర్ణించారు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయమని సీఎం కేసీఆర్ కేంద్రాన్ని కోరుతున్నారు. దీనివల్ల రైతులకు, కూలీలకు మేలు జరుగుతుందన్నారు.ఉపాధి హామీ పథకం కింద కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడంలో భాగంగా జిల్లాలోని కే సముద్రం మండలం, గాంధీ పురం, కల్వల గ్రామాల్లో ఎస్సారెస్పీ స్టేజ్-1 కెనాల్ లో పూడికతీత పనులను ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలో 1000 రైతు కల్లాలు మంజూరు అయ్యాయి. జిల్లాలో 3,000 కల్లాల కోసం 200 కోట్ల రూపాయల నిధులు వచ్చాయని మంత్రి తెలిపారు. వీటితో పాటు రైతుకు ఏ అవసరం ఉంటే దానికి ప్రథమ ప్రాధాన్యతనిచ్చి నిధులు విడుదల చేస్తామన్నారు. రైతుల కోసం ఇన్ని పనులు చేస్తుంటే ప్రతిపక్షాలు దొంగ దీక్షలు చేస్తూ ఒట్టి విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మంచి పనులు చేస్తున్నప్పుడు ప్రజలకు మద్దతుగా నిలవాలన్నారు. కార్యక్రమాల్లో భాగం కావాలన్నారు. కానీ ఇవేవీ పట్టించుకోకుండా కేవలం విమర్శలకు పరిమితం కావడం సరికాదన్నారు. ఇదిలావుంటే సీఎం కేసీఆర్ మానస పుత్రిక మిషన్ భగీరథ. ఈ పథకంలో ఎక్కడా ఎలాంటి లోపాలు రాకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనులు చేపట్టాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో జెడ్పీ చైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు అధ్యక్షతన నిర్వహించిన జెడ్పీ సర్వ సభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నీళు రావడం లేదని, కనెక్షన్ లేదనే ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. జెడ్పీ సమావేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు ఎలాంటి పరిష్కారం అందించారో చెప్పాల్సిన బాధ్యత అధికారులకు ఉంది. ఒక సమావేశంలో ప్రజా ప్రతినిధులు చెప్పిన సమస్యల పరిష్కారంపై నివేదిక ఇచ్చాక మరో సమావేశం అజెండా రూపొందించుకోవాలని మంత్రి సూచించారు. కార్యక్రమంలో మంత్రితో పాటు ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు రెడ్యా నాయక్, సీతక్క, శంకర్ నాయక్, కలెక్టర్ వి.పి గౌతమ్, జెడ్పీ సీఈవో సన్యాసయ్య, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం కింద మహబూబాబాద్ జిల్లాలో కాల్వ పనులను ప్రారంభించిన మంత్రి సత్యవతి రాథోడ్. చిత్రంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత కూడా ఉన్నారు.

టిఆర్ఎస్‌లో పలువురి చేరికలు

అభివృద్ధికి ఆకర్శితులై వస్తున్నారు: ఎమ్మెల్యే

నిజామాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): టీఆర్ఎస్ లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా జిల్లాలోని మాక్లూర్ మండలం బీజేపీ మండల అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, క్లలెడ సర్పంచ్ లావణ్యలు బీజేపీకి రాజీనామా చేసి టీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసే టీఆర్ఎస్ లో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణలో అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నేతలు టిఆర్ఎస్‌లో స్వచ్ఛందగా చేరుతున్నారని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు సాగుతున్నాయని అన్నారు. అలాగే రైతుల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున సాగుతున్నాయని అన్నారు. రైతుల పక్షపాతిగా నిలుస్తున్న తెలంగాణ ప్రభుత్వం రైతులు పంట దిగుబడుల నూర్పిడి, ఆరబెట్టేందుకు కల్లాల ఏర్పాటుకోసం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఉపాధిహామీలో భాగంగా వీటిని నిర్మించాలని, అందుకు సంబంధించి నిధులను కేటాయించడంతో పాటు మార్గదర్శకాలను కూడా జారీ చేసిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో గ్రామాల్లో కల్లాలు ఏర్పాటు కానున్నాయి. దీంతో పంటల ఆరబోత కారణంగా జరిగే ప్రమాదాలను నివారించవచ్చు. ఏండ్ల తరబడి నూర్పిడి కల్లాలకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్న రైతుల కల త్వరలో నెరవేరబోతున్నదని వివరించారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి వెయ్యి కల్లాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి యేడూ రైతుల నుంచి దరఖాస్తులు తీసుకొని అర్హులను ఎంపిక చేస్తారు. కల్లాల ఏర్పాటు కోసం ఈ సంవత్సరం నిజామాబాద్ జిల్లాకు రూ.31.59కోట్లు, కామారెడ్డి జిల్లాకు రూ.31.67 కోట్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. భూమి కలిగి ఉన్న రైతులు కల్లాల కోసం దరఖాస్తు చేసుకోవాలి. రైతుల సంఖ్యను, డిమాండ్‌ను బట్టి ఏ గ్రామానికి ఎన్ని కల్లాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలన్నది కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకుంటారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ ఉండగా, ఇతరులు పదిశాతం కంట్రిబ్యూషన్ చెల్లించాల్సి ఉంటుంది. కల్లాల నిర్మాణ పనుల ప్రకారం రెండు విడుతలుగా డబ్బులు ఇస్తారు. కల్లాల కోసం దరఖాస్తులు ఎక్కువగా వస్తే లాటరీ పద్ధతి ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తారని అన్నారు. రైతులు వారికున్న భూమిని, అవసరాల ప్రకారం మూడు రకాల కల్లాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం అనుమతిని ఇచ్చింది. కల్లాల సైజుకు అనుగుణంగా ధరను కూడా నిర్ణయించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దని అన్నారు.

విహెచ్‌కు కరోనాతో సర్వత్రా ఆందోళన

అంబర్‌పేట డివిజన్‌లో పెరుగుతున్న కేసులు

హైదరాబాద్,జూన్22(ఆర్ఎన్ఎ): మాజీ రాజ్యసభ సభ్యుడు విహెచ్ కరోనా వైరస్ బారిన పడ్డారు. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్న ఆయనకు శనివారం పరీక్షలు నిర్వహించగా కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో నగరంలోని ఓ ప్రైవేటు దవాఖానలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు సైతం పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రస్తుతం వారంతా స్వీయ నిర్బంధంలో ఉన్నారు. అయితే ఇటీవల ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అదే రోజు నుంచి జ్వరంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. అంబర్‌పేటలో ఆదివారం ఒక్కరోజే 66 కరోనా పాజిటివ్ కేసులు నమోదుకాగా మొత్తం 370కి చేరాయి. ఇందులో 30 ఏండ్ల లోపు వారే అధికంగా ఉన్నారు. అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేంనగర్, పటేల్‌నగర్, సీపీఎల్ క్వార్టర్స్, దుర్గానగర్, న్యూపటేల్‌నగర్, న్యూప్రేంనగర్, బాపూనగర్, రఘునాథ్‌నగర్ తదితర ప్రాంతాలకు చెందిన 31 మందికి కరోనా పాజిటివ్ వచ్చింది. గోల్నాక డివిజన్‌లోని తిరుమల నగర్, తులసీనగర్, గోవిందునగర్‌కు చెందిన ఐదుగురికి, నల్లకుంట డివిజన్‌లోని శివంరోడ్డు, న్యూనల్లకుంట, బాయమ్మగల్లీ, చారీలేన్‌లలో 9 మందికి, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని తురాబ్‌నగర్, కుమ్మర్‌వాడి, బతుకమ్మకుంట ప్రాంతాలకు చెందిన 19 మందికి, కాచిగూడ డివిజన్‌లోని నింబోలిఅడ్డా, నెహ్రూనగర్‌లకు చెందిన ఇద్దరికి కరోనా సోకింది. ఆసిఫ్‌నగర్ పోలీస్ డివిజన్‌లో 55మందికి కరోనా పాజిటివ్ వచ్చింది. లంగర్‌హౌస్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 15 కేసులు నమోదు కాగా అందులో ఇద్దరు పోలీసు సిబ్బందికి, ఆసిఫ్‌నగర్‌లో తొమ్మిది కేసులు నమోదు కాగా ముగ్గురు పోలీసులకు, గోల్కొండలో 12 కేసులు నమోదు కాగా నలుగురు పోలీసు సిబ్బందికి, టప్పాచబుత్ర పోలీస్‌స్టేషన్‌లోని ఇన్‌స్పెక్టర్‌తో పాటు ఓ ఎస్సైకి, 13మంది కానిస్టేబుళ్లకు, హుమాయూన్‌నగర్‌లో ఆరుగురు పోలీసు సిబ్బందికి కరోనా పాజిటివ్ వచ్చింది. దీంతో పాటు స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లకు కూడా కరోనా పాజిటివ్ వచ్చింది. బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక్కరోజే 31మందికి పాజిటివ్ వచ్చింది. బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీనగర్‌లో ఒకే కుటుంబంలోని నలుగురికి, ఫిలింనగర్‌లో కానిస్టేబుల్‌తో సహా కుటుంబంలోని ఐదుగురికి, బంజారాహిల్స్ రోడ్ నం12లోని ఎమ్మెల్యే కాలనీలో కస్టమ్స్ ఉన్నతాధికారికి, బంజారాహిల్స్ రోడ్ నం12లో ముగ్గురు వ్యాపారులతో సహా మరో ఐదుగురికి, ఫిలింనగర్ రోడ్ నం.7లో నలుగురికి కరోనా సోకింది. సుల్తాన్‌బజార్ పరిధిలో తొమ్మిది మందికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు బొగ్గులకుంట పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దీప్తి పేర్కొన్నారు. ఇసామియాబజార్ యూపీహెచ్‌సీ పరిధిలో పది మందికి పాజిటివ్ వచ్చినట్లు ఇసామియా బజార్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన పేర్కొన్నారు. పీహెచ్‌సీలో ఇద్దరు ఆశవర్కర్లకు పాజిటివ్ రావడంతో పీహెచ్‌సీలోని ఏఎన్ఎంలతో పాటు ఆశవర్కర్లకు కరోనా పరీక్షలు నిర్వహించామన్నారు. కుత్బుల్లాపూర్‌లో ఒక్కరోజే ఎనిమిది మందికి పాజిటివ్ రావడంతో మొత్తం కేసుల సంఖ్య 126కి చేరుకుంది. ముషీరాబాద్‌లో ఐదుగురికి కరోనా పాజిటివ్ వచ్చింది. ముషీరాబాద్ డివిజన్ మోహన్‌నగర్‌లో భార్యాభర్తలకు, ముషీరాబాద్ లో విద్యార్థికి(27), ముషీరాబాద్ దళిత జాతీయ సంఘం ప్రాంతానికి చెందిన మహిళకు (35), ఇందిరా నగర్‌లో వ్యక్తికి (35)కి కరోనా పాజిటివ్ వచ్చినట్లు భోలక్‌పూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. ఓల్డ్‌బోయిన్‌పల్లి మల్లికార్జుననగర్‌లో ఇద్దరు యువకులకు, న్యూ అల్లాపూర్‌లో ఇద్దరికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు ఉమ్మడి బాలానగర్ మండల వైద్యాధికారి డాక్టర్ చందర్ తెలిపారు. బాలాజీహిల్స్‌కాలనీకి చెందిన ఓ వ్యక్తికి(53), మల్లికార్జున్‌నగర్‌కాలనీలో యువకుడికి(25), కేశవ్‌నగర్‌లో వ్యక్తికి(36) పాజిటివ్ వచ్చింది. పోచారం మున్సిపాలిటి శివాజీనగర్‌లో యువకుడికి, ఘట్‌కేసర్ మండలంలోని వెంకటాద్రి టౌన్‌షిప్‌లో మహిళకు, మాదారం గ్రామంలో యువకుడికి పాజిటివ్ వచ్చింది. ఈమంతాపూర్ : కరోనా సోకడంతో రామంతాపూర్ వెంకట్‌రెడ్డి నగర్‌కు చెందిన ఓవ్యక్తి మృతి చెందారు. అంతేకాక గణేశ్‌నగర్‌కు చెందిన ఓ వ్యక్తి, మరో యువకుడు, వివేక్‌నగర్‌కు చెందిన వ్యక్తికి కరోనా పాజిటివ్ వచ్చింది.

మిడతలను ఎదుర్కోవడానికి ముందస్తు జాగ్రత్తలు..!

- జిల్లా ఉన్నత అధికారులకు సూచించిన కలెక్టర్ హనుమంతరావు

సంగారెడ్డి, జూన్ 22 (నేటినిజం ప్రతినిధి) మిడతల దాడిని ఎదుర్కోవడానికి అన్ని విధాల సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం పోలీసు, అగ్నిమాపక వ్యవసాయ,ఉద్యాన,అటవీ ,పంచాయితీ అధికారులతో తన చాంబర్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిడతలు ప్రవేశించే అవకాశం ఉన్న సరిహద్దు గ్రామాలకు సంబంధించి ఆయా శాఖల వారీగా సూక్ష్మ స్థాయి ప్రణాళికను తయారు చేయాలని సూచించారు. ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉన్న వనరులు, సామాగ్రి వివరాలతో నివేదిక తయారు చేయాలన్నారు. గ్రామ, మండల స్థాయిలో బృందాలను ఏర్పాటు చేసి, ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వాములను చేయాలని సూచించారు.

సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు చేసామని, అదేవిధంగా గ్రామ, మండల స్థాయి కమిటీలు వెంటనే ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు.

ఈనెల 25 నుండి జూలై 5లోపు మిడతలు రాష్ట్రం లోకి ప్రవేశించే అవకాశం ఉన్నందున, జిల్లాలో కర్ణాటక సరిహద్దులో గల 33 గ్రామాలలో మిడతలు దాడి చేసే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు.

సరిహద్దులోని 33 గ్రామాల్లో పంటల సరళి పై నివేదిక ఇవ్వాలని సూచించారు .గ్రామం వారిగా ఇన్వెంటరీ తయారు చేసుకోవాలని హ్యాండ్ స్ప్రేయర్లు, జెట్టి మిషన్స్, ఏ రసాయనాలు వాడాలో వాటన్నింటిని అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ తమ వాహనాలతో అవసరమైన సామాగ్రితో సిద్ధంగా ఉండాలని చెప్పారు.

గ్రామ నర్సరీ లన్నింటిని కాపాడాలని అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అటవీ శాఖ అధికారికి సూచించారు. రసాయనాలు స్ప్రే చేయడానికి సంబంధిత సిబ్బందికి పర్సనల్ ప్రొటెక్షన్ కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ముప్పై మూడు గ్రామాల సర్పంచులు పంచాయతీ సెక్రటరీలు , మండల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు, వి ఆర్ ఓ లు,అగ్నిమాపక సిబ్బందికి అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ రాజర్షి షా కు సూచించారు. సరిహద్దు నుండి 150, 200 ,250 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాల జాబితా మ్యాప్ లను తయారు చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి కి సూచించారు.జిల్లాలోని నారాయణఖేడ్ డివిజన్లో కర్ణాటక సరిహద్దు గ్రామాలైన నాగలి గిద్ద మండలం లో జె దత్ పూర్, గొడే జన్ వాడ,కరస్ గుత్తి, ఏ స్ గీ, కారముంగి, షాపూర్, శాంతి నగర్ తండా, మొర్గి, కంగ్తి మండలం దేగుల్ వాడి, చందర్ తండా, సిద్ధ న్ గిర్గా, నాగూర్ కె, బాబుల్ గాన్, జహీరాబాద్ డివిజన్లో మొగుడంపల్లీ మండలం గౌ సా బాద్ తండా, ధనశ్రీ, మాడ్గి , జాడి మల్కాపూర్, జె రంగా నగర్, జహీరాబాద్ మండల్ సత్వార్,చిరాగ్ పల్లి, బుర్ధి పాడ్, బుచినెల్లి, కోహిర్ మండల సిద్దా పూర్ తాండ ,మనియార్పల్లి, న్యాల్కల్ మండల్ శంష ల్లాపూర్, రాజోల, మాల్లి , హుస్సేన్ నగర్, కల్బెమల్,దప్పూర్, రత్నాపూర్,హూసెళ్ళి,గణేష్ పూర్ గ్రామాలకు మిడతల దండు వచ్చే అవకాశం ఉంటుందని అంచనా వేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అట్టి గ్రామాల వద్ద పటిష్టమైన ఏర్పాట్లతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, జడ్పీ సీఈఓ రవి, అటవీశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డి ఆర్ డి ఓ శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ అధికారి నర్సింగరావు, ఉద్యాన శాఖ అధికారి సునీత,పోలీస్ అగ్నిమాపక ,పంచాయతీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఆగ్రాలో కరోనా కలవరం.. 48 గంటల్లో 28 మంది కరోనా రోగులు మృతి

లక్నో , జూన్ 22: ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాలో కరోనా వైరస్ స్థానికులను కలవర పెడుతోంది. 48 గంటల్లోనే 28 మంది కరోనా రోగులు మృతి చెందారు. ఈ విషాద ఘటన ఆగ్రాలోని ఎస్ఎన్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకుంది. ఒకేసారి 28 మంది కరోనా రోగులు మృతి చెందడంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులపై సీరియస్ కూడా అయ్యారు. రోగుల మృతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు ఓ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కరోనా బారిన పడ్డ 28 మంది బాధితులు చికిత్స పొందేందుకు ఎస్ఎన్ మెడికల్ కాలేజీకి వచ్చారు. ఆస్పత్రిలో చేరిన 48 గంటల్లోపే వారంతా ప్రాణాలు విడిచారు. ఇప్పటి వరకు ఆగ్రాలో కరోనాతో 75 మంది చనిపోయారు. అయితే ఈ 28 మంది ఆకస్మాత్తుగా చనిపోవడానికి గల కారణాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు. ఇప్పటి వరకు ఆగ్రాలో కరోనాతో చనిపోయిన వారిలో 85 శాతం మంది 50 ఏళ్ల వయసు పైబడ్డ వారే. గుండెజబ్బులు, మూత్ర పిండాల వ్యాధితో పాటు డయాబెటిస్ తో బాధపడుతున్న వారికి కరోనా సోకడంతో.. అలాంటి వారే ఎక్కువగా ప్రాణాలు కోల్పోయారు. ఆగ్రాలో గత 20 రోజుల్లో 32 మంది కరోనాతో మృతి చెందగా.. జూన్ 1వ తేదీ నుంచి 48 గంటలకు ఒకరి చొప్పున మరణిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటి వరకు 17,731 పాజిటివ్ కేసులు నమోదు కాగా, 550 మంది మరణించారు. అత్యధికంగా గౌతమబుద్ధ లో 1,419, ఆగ్రాలో 1,137, కాన్పూర్ నగరలో 962, ఘజియాబాద్ లో 877, లక్నోలో 813 పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి.

అయ్యన్న అరెస్ట్‌పై హైకోర్టు స్టే

అమరావతి,జూన్22(ఆర్ఎన్ఎ): టీడీపీ నేత, మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టుపై ఏపీ హైకోర్టు స్టే ఇచ్చింది. తనపై పెట్టిన నిర్భయ కేసు కొట్టివేయాలంటూ ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నర్